


# విజయభాను




హైదరాబాద్, బుధవారం 23-08-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 342 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# విశ్వనగరమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**- మౌలిక వసతుల కల్పనలో ఇది ఆరంభమే - నవంబర్ చివర్లో 30 కిలోమీటర్ల మేర మెట్రో రైల్ ప్రారంభం**
**- 2019లో కేసీఆర్‌కే ప్రజలు పట్టం కడుతారని వారికీ తెలుసు : మంత్రి కేటీఆర్**

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వానిది అభివృద్ధి బాట అని పట్టణాభివృద్ధి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారక రామారావు చెప్పారు. ఇప్పటిదాకా ప్రభుత్వంచేసిన కృషితో సంతృప్తిచెందడం లేదని, ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) రూ.387కోట్లతో ఆరు లేన్లతో నిర్మించతలపెట్టిన బాలానగర్ భార్లైఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ, రాబోయే ఏడెనిమిదేండ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామన్నారు. కేవలం రోడ్లు, ఫ్లై ఓవర్లు, జంక్షన్ల అభివృద్ధికి రూ.3వేల కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థకోసం 11వేల కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామన్నారు. రూ.2వేల కోట్లతో శివారు మున్సిపాలిటీల్లో ఇంటింటికీ నీళ్లు అందించే ప్రయత్నంచేశామని చెప్పారు. కచ్చితంగా మెట్రో రెండోదశ, హైదరాబాద్ నగరంలో స్కైవేలకు సీఎం కేసీఆర్ సారథ్యంలోనే శ్రీకారం చుడుతామని ప్రకటించారు. ఈ ప్రభుత్వంలో పేదలకు అందుతున్న ఫలాలు ఆరంభం మాత్రమేనని, సీఎం కేసీఆర్ మనసులో చాలా ఆలోచనలున్నాయని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ కార్యదక్షతతో హైదరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలా కృషిచేస్తామని అన్నారు.

**నవంబర్ చివరికల్లా 30 కిలోమీటర్ల మెట్రో రైల్**

నవంబర్ చివర్లో నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కిలోమీటర్ల మేర మెట్రో తరువాయి 2లో



## ముమ్మారు తలాక్‌పై సుప్రీం సంచలన తీర్పు

**- పార్లమెంట్‌లో చట్టం తేవాలని ఆదేశం**
**తలాక్ తీర్పుపై మోదీ హర్షం**



దిల్లీ: ఇస్లాం మతాచారమైన ముమ్మారు తలాక్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ముమ్మారు తలాక్ రాజ్యాంగ విరుద్ధమని, ఈ పద్ధతి చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఖురాన్ నియమాలకు తలాక్ వ్యతిరేకంగా ఉందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనిపై పార్లమెంట్‌లో చట్టం తేవాలని ఆదేశించింది. ఆరు నెలల్లోగా చట్టం తీసుకురావాలని అప్పటివరకూ తలాక్‌పై నిషేధం విధిస్తున్నట్లు స్పష్టం చేసింది.

ఈ కేసును చీఫ్ జస్టిస్ ఖేహర్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ ఐదుగురు భిన్న మతాలకు చెందిన వారు కావడం తరువాయి 2లో

## పన్నీర్ సెల్వంకు అదనపు బాధ్యతలు



చెన్నై: తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఓ పన్నీర్ సెల్వంకు అదనపు మంత్రిత్వ శాఖలు కేటాయించారు. ఈ మేరకు గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఆయనకు ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలు, ఎన్నికలు, పాస్‌పోర్ట్ శాఖలు అదనంగా అప్పగించారు. ఇంతకుముందు ఈ శాఖలను డి. జయకుమార్ నిర్వహించారు. ఆయనకు మత్స్యశాఖ, సిబ్బంది మరియు పరిపాలన సంస్కరణల శాఖ కేటాయించారు. తన వర్గాన్ని తరువాయి 2లో

## అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలి : స్టాలిన్

చెన్నై: తమిళనాడులో రాజకీయ సంక్షోభం ముదిరిన నేపథ్యంలో శాసనసభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలని డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం కే స్టాలిన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. స్వాతంత్ర్య దినోత్సవాల్లో అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడిన మోదీ తమిళనాడులో రెండు అవినీతి వర్గాలు విలీనమయ్యేలా చేశారని, వారిని ఆశీర్వదించారని ఆరోపించారు. అన్నాడీఎంకేలోని పళనిస్వామి, పన్నీర్ సెల్వం వర్గాలు తరువాయి 2లో



## తలాక్ తీర్పుపై మోదీ హర్షం



ఢిల్లీ: ఇస్లాం మతాచారమైన ముమ్మారు తలాక్‌పై సుప్రీంకోర్టు మంగళ వారం సంచలన తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. ముమ్మారు తలాక్‌పై గౌరవనీయ మైన సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు చరిత్రాత్మకం. ఈ నిర్ణయం ముస్లిం మహిళలకు స్వాన్నాన్ని తీసుకొచ్చింది. మహిళాసాధికారతకు ఇదో నిదర్శనం అని ప్రధాని మోదీ తరువాయి 2లో

## ఉగ్రవాద సమూల నిర్మూలనే కేంద్ర లక్ష్యం



హైదరాబాద్ : చైనా, పాకిస్థాన్‌లు దేశంలో అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నాయని, వాటిని తిప్పికొట్టాలని కేంద్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. 2020 నాటికి దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్ల నిండిన సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నుంచి ప్రదర్శన ప్రారంభమై ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వైపు కొనసాగింది. క్రీడాకారులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులు జాతీయ పతాకాలు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. దత్తాత్రేయ మాట్లాడుతూ 2022 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమానికి నూతన చట్టాలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడికి ఇళ్లను నిర్మిస్తామని, రైతులకు రెట్టింపు ఆదాయం వచ్చేలా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ అవినీతిని తరిమికొట్టడం, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే ఈ యాత్ర లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తరువాయి 2లో

## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు




హైదరాబాద్: బంగారు మైసమ్మ బోనాలుహైదరాబాద్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యాశాఖలోని టీఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యాధికారి కార్యాలయం నుంచి నాంపల్లిలోని బంగారు మైసమ్మ ఆలయం వరకు వూరేగింపుగా తరలివెళ్లారు. ఉత్సవాల్లో విద్యాశాఖాధికారి రమేశ్, టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీం తీర్పు చరిత్రాత్మకం : యూపీ

లఖ్‌నవూ: ముస్లిం సామాజికవర్గంలో అమల్లో ఉన్న వివాదాస్పద విడాకుల విధానం ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం స్వాగతించింది. ఈ తీర్పు దేశ తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



వాళ్లు హీరోలో.. జీరోలో.. ఇప్పుడేం తేల్చలేమని అంటున్నారు!!

## అమెరికా దాడుల్లో 42మంది మృతి



బీరుట్: సిరియాలోని ఐసిస్ ఉగ్రవాద స్థావరాలపై అమెరికా నేతృత్వంలోని బలగాలు వైమానిక దాడులు జరిపాయి. రక్కా నగరంపై జరిపిన ఈ దాడుల్లో దాదాపు 42 మంది పౌరులు మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. వీరిలో 19 మంది చిన్నారులతో పాటు 12 మంది మహిళలు కూడా ఉన్నట్లు సమాచారం.

ఇటీవల సిరియాలోని డైర్ అల్‌జోర్ ప్రావిన్స్‌లో అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో 60 మంది పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. సిరియాలోని ఉత్తర భాగంలో తీవ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా అమెరికా దళాలు 2014 నుంచి దాడులు తరువాయి 2లో

## సర్దార్, దేవేంద్రలకు ఖేల్‌రత్న



న్యూఢిల్లీ : భారత పారా అథ్లెట్ దేవేంద్ర జఝరియాకు భారత అత్యున్నత క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న దక్కింది. రియో పారా ఒలింపిక్స్ లో జావెలిన్ తరువాయి 2లో

# మట్టి మాణిక్యం.. భవిత బంగారం

**దేశంలోని అన్ని రాష్ట్రాలు స్వచ్ఛత కోసం.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పరితపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు వెచ్చిస్తున్నాయి. అయితే ఏటా జరిగే వినాయక చవితి ఉత్సవాలలో మట్టి బొమ్మల వాడకం నానాటికీ తగ్గిపోతోంది. పర్యావరణానికి పూర్తిగా హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాల వాడకం ఎక్కుక్కెపోతోంది. వినాయకుడు ప్రక ృతి ఆరాధకుడు, మనం ప్రక ృతికి వినాశనం కలిగించే పనులు చేయకూడదని తెలిసినా మిన్నకుండిపోతున్నాం. ఇది పర్యావరణానికి హాని కలిగిస్తుందని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో స్పందన మాత్రం శూన్యం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల నిషేధంపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. పర్యావరణాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారు. దేశంలో స్వఛ్ఛభారత్ ర్యాంకింగ్‌లో చిత్తూరు 367వ స్థానంలో ఉందంటే పర్యావరణంపై మనం తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఇట్టే అర్థమవుతోంది.**

వాల్మీకిపురం : వినాయకచవితి ఒకప్పుడు ఎంతో సంప్రదాయబద్ధంగా, నియమ నిబంధనలతో జరుపుకొనే పండుగ. నేడు సమాజంలో పెరిగిపోయిన నూతన పోకడలకు యువత పెద్దఎత్తున మొగ్గు చూపుతోంది. ఈ ప్రభావంతో సంప్రదాయాన్ని పక్కన నెట్టి పర్యావరణ కాలుష్యానికి తమవంతుగా దోహదపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 25 లక్షల కుటుంబాల వారు, వినాయక ఉత్సవకమిటీలు ఏర్పాటుచేసే చిన్న, పెద్ద వినాయక విగ్రహాలను కలుపుకొని సుమారు 10 లక్షలు ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు ఇవన్నీ మట్టి విగ్రహాలే. దశాబ్దకాలంగా పెరిగిన సాంకేతికతను అందిపుచ్చుకుని మట్టి విగ్రహాలను పక్కన నెట్టి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసి ఉత్సవాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాలకు మార్కెట్‌లో అత్యంత డిమాండ్ ఉండటంతో వ్యాపారస్థులంతా ఏటా రూ.కోట్లకు కోట్లు సంపాదిస్తూ.. జేబులు నింపుకుని పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల చర్యలు శూన్యం.

రూ.కోట్లలో పీవోపీ బొమ్మల విక్రయాలు

జిల్లాలో ఏటా వినాయక చవితి ఉత్సవాల్లో సుమారు రూ.10 కోట్లకు పైగా వినాయక బొమ్మల విక్రయాలు సాగుతున్నాయి. కరా?టకలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల విక్రయాలను ఆ ప్రభుత్వం నిషేధించడంతో సరిహద్దులోని చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది వాటి విక్రయాలు రెట్టింపు అయ్యాయి. ఈ లెక్కన ఈ సంవత్సరం సుమారు రూ.20 కోట్లకు పైగా నిషేధిత వస్తువుల విక్రయం జరిగినట్లే.

పీవోపీ విగ్రహాలతో నష్టాలెన్నో..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలు ఇమిడి ఉన్నాయి. ఇలాంటి రసాయనాలతో తయారు చేసే వినాయకుడి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే ఈ బొమ్మ నిదానంగా నీటిలో కరిగి నీటిలోనూ, మట్టిలోనూ ఉన్న స్వఛ్ఛతేను పూర్తిగా ఈ రసాయనాలు దెబ్బతీస్తాయి. తద్వారా నీరు, భూమి కలుషితమై జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు మనుషులపైనే కాకుండా ఇతర జీవజాలంపై కూడా చెడు ప్రభావం పడుతుంది. నీటిలో విష, రసాయన వ్యర్థాలు కలవడం వల్ల వూపిరితిత్తులతోపాటు చర్మ, రక్త, క్యాన్సర్, కంటి సంబంధిత ఇతర వ్యాధులు వస్తాయి. దీంతోపాటు జలరాశులైన చేపలు, కప్పలు ఇతర జీవాలన్నీ చనిపోయే అవకాశం ఉంది. ఈ రసాయనాలు భూమిని కలుషితం చేస్తున్నాయి. మనుషులు చెరువుల్లో స్నానాలు ఆచరించినా, ఈత కొట్టినా చర్మవ్యాధులు వస్తాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు వాడే క ృత్రిమరంగులలో కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరం, కర్బన్ వంటి రసాయనాలు ఉండటం వల్ల ఇవి నీటిలో కరిగి భూగరజేలాలను కలుషితం చేస్తాయి. తద్వారా మనం వినియోగించే నీరు విషపూరితమై రోగాలబారిన పడాల్సి వస్తుంది. ఒకనాడు స్వఛ్ఛమైన నీటికి, మత్స్యసంపదకు నిలయంగా ఉన్న చెరువులు, నేడు వ్యర్థాలకు నిలయంగా మారాయి.

జీవనకోన: జిల్లావాసులకు వినాయకచవితి పండుగ రూపంలో మరో ఉపద్రవం కూడా వచ్చి పడనుంది. లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాలను విక్రయించేందుకు సంసిద్ధులవుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే పీఓపీ విగ్రహాలను మార్కెట్లో విక్రయించి జేబులు నింపుకోవడానికి సిద్ధం చేసుకుంటున్నారు. జనం సంక్షేమాన్ని పక్కన పెట్టి పరాయి రాష్ట్రాల వ్యాపారులు చేస్తున్న దందాకు గేట్లు తెరచుకోబోతున్నాయి. ఏళ్లుగా సంప్రదాయ పద్ధతుల్లో బొమ్మలు తయారుచేసి విక్రయిస్తున్న కళాకారులు పీఓపీ విగ్రహాల పోటీని తట్టుకోలేక నష్టాల వూబిలో కొట్టుమిట్టాడే పరిస్థితులు నెలకొన్నాయి. పీవోపీ బొమ్మలను విక్రయించకుండా అడ్డుకోవలసిన పాలనా యంత్రాంగం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది.

అమలులోనే లోపాలు

విగ్రహాల తయారీలో పీఓపీ వాడకంపై నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ అమలుకు మాత్రం నోచుకోవడంలేదు. గత రెండేళ్లుగా జిల్లాలో పీఓపీ విగ్రహాల తయారీ కానీ, విక్రయించడంకానీ చేయరాదని జిల్లా పాలనా యంత్రాంగం నుంచి పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారే కానీ, ఒక్క విగ్రహాన్ని కూడా చెరువు వద్దకు రానీయకుండా అడ్డుకోలేకపోతున్నారు. నగరాలు, పట్టణాల్లో విక్రయాలను ఆపలేక పోతున్నారు.



అధికారులు స్పందించాలి..

మైదాపిండి, పేపర్, చాక్ పౌడర్, మట్టితో తయారు చేసే బొమ్మలతో పర్యావరణానికి, చెరువులకు ఏమాత్రం నష్టం కలగదు. నీటిలో సులభంగా కరిగిపోయే బొమ్మలు, రంగుల కారణంగా ఎలాంటి సమస్యా రాదు. పీఓపీ విగ్రహాల కారణంగా పర్యావరణం దెబ్బతినడంతోపాటు, చెరువులు కూడా పూడిపోతున్నాయి. రసాయనాలతో తయారయ్యే పీఓపీ బొమ్మలు ప్రజాశ్రేయస్సుకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పుడు మార్కెట్లో పీఓపీతో విగ్రహాలనే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి వచ్చిన కొంతమంది వ్యాపారులు ఈ విగ్రహాలనే తయారు చేసి, విక్రయిస్తున్నారు. ఇది సంప్రదాయబద్ధంగా మట్టిబొమ్మలను తయారు చేసి విక్రయించే వ్యాపారులకూ తీవ్రమైన నష్టం కలిగిస్తోంది. త్వరలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున అధికారులు స్పందించి పీవోపీ విగ్రహాల తయారీ, విక్రయాల నిషేధాజ్ఞలు అమలు చేయాలి. చెరువులను కాలుష్య కారకాల నుంచి కాపాడాలి.

### మహిళా క్రికెటర్లకు

## పరిశ్రమల సమాఖ్య సన్మానం




బెంగళూరు : ఇటీవల ప్రపంచకప్ మహిళల క్రికెట్ పోటీలో రెండోస్థానంలో నిలిచిన జట్టు లోని స్థానిక క్రీడాకారిణులు రాజేశ్వరి గాయక్వాడ్, వేదకృష్ణమూర్తిని పరిశ్రమల శాఖ సమాఖ్య అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో సమాఖ్య దక్షిణాది విభాగం అధ్యక్షుడు విక్రమం కిర్లోస్కర్, కర్ణాటక విభాగం డైరెక్టర్ మేజర్ నీల్ క్యాస్టిలోనా (నివృత్తి), డా.కౌశిక్‌మురళి పాల్గొని రాష్ట్ర క్రీడా కారిణుల సాధనను అభినందించారు.

## ఘనంగా శ్రీరామకృష్ణ మహిళా కళాశాల స్నాతకోత్సవం




కోయంబత్తూరు : శ్రీరామకృష్ణ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫర్ విమెన్ 23వ స్నాతకోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఎస్ఎన్ఆర్ కలై అరంగం వేదికగా ప్రిన్సిపల్ డాక్టర్ చిత్ర స్వాగతోపన్యాసంతో ఎస్ఎన్ఆర్ సన్స్ ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్.విజయకుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రం జరిగింది.

జరిగి పోయిన కాలం గురించి మరిచిపోయి ముందడుగు వేయాలని విజయకుమార్ విద్యార్థినులకు సూచించారు.

భారతీయార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి.వనిత ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వవిద్యాలయం నుంచి వివిధ విభాగాల్లో ర్యాంకులు సాధించిన 13 మంది విద్యార్థినులకు పట్టాలు అందజేశారు. బయో కెమెస్ట్రీ విభాగంలో ఆర్.కౌశిక్ రాజశ్రీ (ఎమ్మెస్సీ), ఎం.కీర్తన (బీఎస్సీ) బంగారు పతకాలు అందు కున్నారు. డిగ్రీ స్థాయి కంప్యూ టర్స్ విభాగంలో విశ్వవిద్యాలయం ర్యాంకు పొందిన సి.రాధిక.. అన్నా విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ ఇ.బాలగురుస్వామి ప్రకటించిన బంగారు పతకాన్ని అందుకున్నారు.

అనంతరం 452 మంది డిగ్రీ, 73 మంది పీజీ విద్యార్థినులకు అతిథులు పట్టాలు ప్రదానం చేశారు.

ట్రస్టు ఎగ్జిక్యూటివ్ అధికారి సీవీ రామ్‌కుమార్, ఎస్ఎన్ఆర్ సన్స్ ఛారిటబుల్ విద్యాలయాల సంచాలకులు (అకడమిక్స్) డాక్టర్ ఎబెనెజర్ జయకుమార్, బోధనా సిబ్బంది, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### భంజవిహార్‌లో

## నూతన నిర్మాణాలకు భూమిపూజ

గోపాలపూర్ : బ్రహ్మపుర విశ్వవిద్యాలయం(భంజవిహార్)లో నూతన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం ఏర్పాటైంది. స్థానిక శాసనసభ్యుడు ప్రదీప్ పాణిగ్రహి, ఉపకులపతి(వీసీ) ఆచార్య రాజేంద్ర ప్రసాద్‌దాస్‌తో ఆయాచోట్ల పూజార్చనలు ఏర్పాటయ్యాయి. నూతన నిర్మాణాల్లో రూ.1.60 కోట్ల వ్యయంతో కూడిన ప్రహరీ, రూ.1.67 కోట్లతో వృక్షజీవ, జంతుశాస్త్ర విభాగాల అదనపు భవనాలు, రూ.కోటి వ్యయంతో వాణిజ్యశాస్త్ర అదనపు భవనం, రూ.కోటితో కూడిన ఎలక్ట్రానిక్ సైన్స్ అదనపు భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే శిలాఫలకాలు వేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రెమిష్ కెరైటా, డిప్యూటీ రిజిస్ట్రార్ బాబూజీ సామల్, వార్డెన్ ఆచార్య రుద్రప్రసాద్‌మహాపాత్ర్, ఆర్థిక నియంత్రకుడు జయకృష్ణసేఠి తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం వీసీ ఆచార్య దాస్ విలేకర్లతో మాట్లాడుతూ 300 పడకల మహిళల వసతిగృహం, మరికొన్ని నిర్మాణాలు పూర్తయ్యాయని, త్వరలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ చేతుల మీదుగా ప్రారంభించనున్నామని చెప్పారు.

## ప్రభుత్వ సిబ్బంది ఆందోళన



కటక్ : డిమాండ్ల పరిష్కారం కోరుతూ సోమవారం ప్రభుత్వ సిబ్బంది సంఘం, కటక్ జిల్లాశాఖ కార్యకర్తలు విధులు బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జరిపారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు ప్రసంగిస్తూ తమ 9 డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సిబ్బంది ఆందోళనలో ఉన్నారన్నారు. శనివారం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేశామని, ప్రభుత్వం నుంచి స్పందన లభించకపోవడంతో సోమవారం నుంచి విధులు బహిష్కరించి ఆందోళనలు ప్రారంభించామని తెలిపారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ విభాగాల్లో తాత్కాలిక సిబ్బందిగా పనిచేస్తున్న వారికి స్థాయిలుగా గుర్తించాలి, ప్రభుత్వ ఉద్యోగాలు కనీసం డిగ్రీ అర్హత ఉండాలి, 7వ వేతన కమిషన్ సిఫారసు అమలు చేయాలి, సిబ్బంది మధ్య ఉన్న వేతనాల్లో తారతమ్యాలు పరిష్కరించి, పనికి తగ్గ వేతనాలు కల్పించాలని డిమాండు చేస్తూ ఆందోళన చేపట్టామన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ: ఆప్

బళ్లారి : ఆమ్‌ఆద్మీ పార్టీ ఆవిర్భవించి ఐదేళ్ల అయింది. ఈ అనతి కాలంలోనే దేశంలో ఎంతో ప్రజాదరణ పొందింది. వచ్చే ఏడాది కర్ణాటక అసెంబ్లీ, స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప ృథ్వీరెడ్డి ప్రకటించారు. జిల్లా పత్రికా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ముమ్మారు తలాక్‌పై సుప్రీం సంచలన తీర్పు

విశేషం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్(సిక్కు మతం), న్యాయమూర్తులు జస్టిస్ కురియన్ జోసఫ్(క్రైస్తవ), జస్టిస్ నారిమన్(పార్శీ), జస్టిస్ లలిత్(హిందూ), జస్టిస్ అబ్దుల్ నజీర్(ముస్లిం)లతో కూడిన ధర్మాసనం నేడు తలాక్‌పై విచారణ చేపట్టింది. ఇందులో న్యాయమూర్తులు కురియన్, లలిత్, నారిమన్‌లు ముమ్మారు తలాక్‌ను వ్యతిరేకించారు. ముమ్మారు తలాక్ రాజ్యంగ విరుద్ధమని.. ఇస్లాం దేశాల్లోనే దీన్ని నిషేధించినప్పుడు భారత్‌లో ఎందుకు కొనసాగించాలని అన్నారు. ముమ్మారు తలాక్ సమానత్వ హక్కును అతిక్రమిస్తోందని అభిప్రాయపడ్డారు. కాగా.. చీఫ్ జస్టిస్ ఖేహర్, జస్టిస్ నజీర్ మాత్రం తలాక్ అంశాన్ని పార్లమెంట్‌కే వదిలేస్తున్నట్లు చెప్పారు. అది దశాబ్దాల నాటి ఆచారమని.. దానిపై న్యాయస్థానం జోక్యం చేసుకోదని ఖేహర్ అన్నారు.అయితే ముమ్మారు తలాక్‌పై పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చేంత వరకు ఎలాంటి పిటిషన్లు తీసుకోబోమని స్పష్టం చేసింది. చట్టం చేసిన తర్వాతే దానికి లోబడి కేసులను విచారిస్తామని పేర్కొంది. చట్టం చేయడానికి కేంద్రానికి ఆరు నెలల గడువిచ్చింది.

అప్పటివరకూ ముమ్మారు తలాక్ చెల్లుబాటు కాదని స్పష్టం చేస్తూ దానిపై నిషేధం విధించింది. ఆరు నెల్లలోపు చట్టం తీసుకురాకపోతే నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. షరియా చట్టాలను పరిగణనలోకి తీసుకొని చట్టం చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచనలు చేసింది. చట్టం చేసే సమయంలో ముస్లిం సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకోవాలని సూచించింది. దీనిపై రాజకీయ పక్షాలన్నీ కేంద్రానికి సహకరించాలని తెలిపింది. వాట్సాప్, సోషల్‌మీడియా, పోస్టుకార్డు, న్యూస్‌పేపర్ ద్వారా ముమ్మారు తలాక్ చెప్పి భార్యలకు విడాకులిస్తున్న ఘటనలు ఇటీవలి కాలంలో ఎక్కువయ్యాయి. దీంతో ముమ్మార్ తలాక్ న్యాయబద్ధం కాదని, దాని వల్ల తాము జీవితాలను కోల్పోతున్నామని ముస్లిం మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 1400 ఏళ్ల నాటి మతాచారంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. మహిళల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ముమ్మారు తలాక్ పద్ధతి ఉందని.. ఈ విధానాన్ని తొలగించేలా చట్టం తీసుకురావాలని పిటిషన్‌దారులు కోరారు. అయితే పిటిషన్లపై ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. మత సంబంధమైన వ్యవహారాలపై కోర్టు జోక్యం సరికాదని చెప్పింది. దీనిపై పలుమార్లు విచారణ చేపట్టిన న్యాయస్థానం.. నేడు సంచలన తీర్పు వెల్లడించింది.

## తలాక్ తీర్పుపై మోదీ హర్షం

ట్వీట్ చేశారు. సుప్రీం తీర్పుపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆనందం వ్యక్తం చేసింది. తీర్పును స్వాగతిస్తున్నట్లు పేర్కొంది.

ముమ్మారు తలాక్ రాజ్యాంగబద్ధం కాదని, ఆరు నెలలపాటు దానిపై నిషేధం విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిపై ఆరు నెలల్లోగా చట్టం తీసుకురావాలని.. లేని పక్షంలో నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. సుప్రీం తీర్పుపై పిటిషనర్ షాయరా బానో సహా ముస్లిం మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## పన్నీర్ సెల్వంకు అదనపు బాధ్యతలు

అధికారిక అన్నాడీఎంకేలో పన్నీర్ సెల్వం విలీనం చేశారు. దీంతో ఆయనతో పాటు కే పాండియన్‌కు మంత్రి పదవులు దక్కాయి. నిన్న సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరిద్దరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే డిప్యూటీ సీఎంగా పన్నీర్ సెల్వం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయనకు ఆర్థిక, గృహ, గ్రామీణ గృహ నిర్మాణం, మురికివాడల నిర్మూలన, పట్టణాభివృద్ధి, చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ శాఖలను కేటాయించారు. పాండియన్ తమిళనాడు అధికార భాష, సంస్కృతి సంప్రదాయాల శాఖలను దక్కించుకున్నారు.

## అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలి : స్టాలిన్

విలీనమైన నేపథ్యంలో శశికళ వర్గం తిరుగుబాటు బావుటాను ఎగురవేసిన సంగతి తెలిసిందే. 19 మంది ఎమ్మెల్యేలు తమిళనాడు గవర్నర్ విద్యాసాగర్ రావును కలిసి పళని స్వామి ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వం మైనారిటీలో పడింది. ప్రస్తుతం అందరి చూపులూ గవర్నర్ విద్యాసాగర్ రావుపైనేపడ్డాయి. ఆయన శాసనసభలో బలపరీక్షకు పళని స్వామి ప్రభుత్వాన్ని ఆదేశిస్తారా, లేదా? అని అందరూ ఎదురు చూస్తున్నారు.

## సుప్రీం తీర్పు చరిత్రాత్మకం : యూపీ

సెక్యులర్ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని, ఖురాన్ నియమాలకు వ్యతిరేకంగా ఉందంటూ సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడుతూ ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైన తీర్పు వెలువరించిందని రాష్ట్ర వె%ద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ప్రభుత్వ అధికార ప్రతినిధి సిద్ధార్థనాథ్ సింగ్ మీడియాకు తెలిపారు. ముస్లిం మహిళలు తమ హక్కుల సాధనకు చేపట్టిన ఈ న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచారంటూ ప్రధాని నరేంద్ర మోదీకి యూపీ మంత్రి అనుపమ జైస్వాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా దాడుల్లో42మంది మృతి

చేస్తున్నాయి. ఈ దాడుల్లో వందలాది మంది సామాన్య పౌరులు మృత్యువాత పడుతున్నారు. దీనిపై సిరియా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

## సర్దార్, దేవేంద్రలకు ఖేల్‌రత్న

త్రోయర్ అయిన దేవేంద్ర జఝరియా రెండు స్వర్ణాలు గెలుపొంది సత్తా చాటాడు. దాంతో ఖేల్ రత్న అవార్డుల సిఫారుసులో దేవెంద్ర తొలి ప్రాధాన్యత దక్కించుకున్నాడు. అయితే 25 ఏళ్ల చరిత్ర ఉన్న ఖేల్ రత్న అవార్డును ఓ పారాలింపియన్ అందుకోవడం ఇదే తొలిసారి కావడం ఇక్కడ విశేషం. మరొకవైపు దశాబ్ద కాలానికిపైగా భారత హాకీకి సేవలందిస్తున్న సర్దార్ సింగ్ కూడా ఖేల్ రత్న దక్కింది. ఈ మేరకు 2017 ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం మంగళవారం క్రీడా పురస్కారాలు ప్రకటించింది.

## విశ్వనగరమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

రైల్‌ను ప్రారంభిస్తామని కేటీఆర్ వెల్లడించారు. వచ్చే సంవత్సరం మిగిలిన దూరాన్ని కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తదనంతరం మెట్రో రెండో దశను చేపడుతామని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని కేటీఆర్ చెప్పారు. 24 గంటల వ్యవధిలో 2 సెంటీమీటర్ల వర్షం పడితే నీరు తీసుకునిపోయే వ్యవస్థ లేదన్నారు. రోడ్ల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తామని చెప్పారు.

**ఈ అభివృద్ధితోనే మేం సంతృప్తి పడం..**

ఈ మూడేండ్లలో పారిశ్రామికంగాకానీ, కరెంటు, మంచినీళ్ల విషయంలో కానీ శాంతిభద్రతల విషయంలో కానీ సాధించిన అభివృద్ధితో పొంగిపోవడంలేదని కేటీఆర్ అన్నారు. కొత్త రాష్ట్రం అంటే కొత్త సంసారం లెక్క అని చెప్తూ.. పాలన గాడిలో పడేందుకే సంవత్సరం పట్టిందన్నారు. ముఖ్యంగా సంవత్సరంపాటు కేంద్రం రాచిరంపాన పెట్టిందని విమర్శించారు. అధికారుల విభజన సరిగా చేయలేదని, ఇప్పటికీ హైకోర్టు, చాలా సంస్థల విభజన పూర్తికాలేదని గుర్తుచేశారు. అయినప్పటికీ సీఎం కేసీఆర్ కార్యదక్షతవల్ల అన్ని కుదుటపడ్డాయని అన్నారు.

**రాష్ట్రం అన్నింటిలో నం.1**

శాంతి భద్రతల్లో హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉందని కేటీఆర్ అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉన్నదని వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అవినీతిరహిత పరిపాలన, విధానాల్లో సంస్కరణలు తీసుకురావడం వల్లే ఈ ఘనతలు దక్కాయని చెప్పారు.

**రాష్ట్రంలో నిరుపేదలున్నంత వరకు ఇండ్ల పథకం**

గతంలో వాంబే, ఇందిరమ్మ ఇండ్లు 150, 200 చదరపు అడుగులతో కట్టి సంసారం చేయమన్నరు. పేదవారంటేనే గత ప్రభుత్వాలకు చిన్నచూపు. కానీ పేదలు తలెత్తుకుని బతికేలా ఇండ్లు ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ అన్నారు. భోత్సవాలు చేస్తామని తెలిపారు.

**కోదండరాం కాంగ్రెస్ తొత్తు: హోంమంత్రి నాయిని**

టీజేఏసీ చైర్మన్ కోదండరాం కాంగ్రెస్‌కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌తో కలిసి అభివృద్ధి పథకాలకు అడ్డు తగులుతున్నారని మండిపడ్డారు.

2019లో కేసీఆర్‌కే మళ్లీ పట్టం

ప్రజలు 2019 ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్‌కే పట్టం కడుతారని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వాన్ని రోజూ తిడుతున్న కాంగ్రెస్ నాయకులకు కూడా ఈ విషయం బాగా తెలుసునని అన్నారు.

## ఉగ్రవాద సమూల నిర్మూలనే కేంద్రం లక్ష్యం

ఖైరతాబాద్ శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి, కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయెల్, ఈఎస్ఐ అధికారి ఎ.కె.సిన్హా, ఈపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ శ్రీకృష్ణ, డిప్యూటీ సీఎల్‌సీ శ్యామ్‌సుందర్, పద్మశ్రీ పురస్కార గ్రహీతలు ఎక్కా యాదగిరి, సాయిబాబాగౌడ్, ఎంఏ వహీద్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శ్రీరాములు, మా అధ్యక్షులు శివాజీరాజా, సినీ నటి కవిత పాల్గొన్నారు.

# తట్టు, పొంగును అంతం చేద్దాం

### జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి మధుశ్రీ

చిన్నమల్లారెడ్డి : తట్టు, పొంగును అంతం చేద్దామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి మధుశ్రీ పేర్కొన్నారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, తిమ్మక్‌పల్లి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ... ప్రభుత్వం టీకాను ఉచితంగా వేస్తోందన్నారు. తట్టు, పొంగు అంటువ్యాధులని వివరించారు. పిల్లల్లో వ్యాధినిరోధక శక్తిని తగ్గిస్తుందని చెప్పారు. జిల్లాలో 1.45 లక్షల మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఇది పూర్తి ఆరోగ్యవంతమైన టీకా అని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్య క్రమంలో సర్పంచులు రామాగౌడ్, జయశ్రీ, మాణిక్యశర్మ, రాంచంద్రం, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# 1న విద్రోహ దినంగా పాటిస్తూ నిరసనలు



ఆదిలాబాద్ : కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని అమలు చేసిన సెప్టెంబర్ 1వ తేదీని విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతలు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో గోడప్రతులు విడుదల చేశారు. టీఎస్ యూటీఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకట్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం అమలుతో రాష్ట్రంలో 1.20లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాల భద్రత ఆగమ్య గోచరంగా మారిందని పేర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని పలుమార్లు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపై వచ్చి సీపీఎస్ రద్దు కోసం పోరాడాల్సిన అవసరముందని తెలిపారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1రోజున నల్లబ్యాడ్జీలు ధరించి పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తొడసం శ్రీనివాస్, బి.వృకోధర్, ఆయా సంఘాల నేతలు విఠల్‌గౌడ్, సూర్యకుమార్, ఇస్తారి, సుధాకర్, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో ఫొటోగ్రఫీలో రాణింపు: ఏసీపీ

సిద్దిపేట : ఫొటోగ్రఫీ వృత్తి కళాత్మకతతో కూడుకుందని, రాణించాలంటే నైపుణ్యం ఉండాలని ఏసీపీ నర్సింహారెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణ ఫొటో-వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రూరల్ పోలీసు ఠాణా నుంచి స్థానిక పటేల్ గార్డెన్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఏసీపీ అసోసియేషన్ ప్రతినిధులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫొటోగ్రఫీ వృత్తితో జ్ఞాపకాలను పదిలంగా దాచి భవిష్యత్తు తరాలకు అందించవచ్చన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కన్వీనర్ శైలేందర్, ప్రతినిధులు కాశీరత్నం, ఓంకార్, అభిమాన్యురెడ్డి, ఓంప్రకాశ్, శేఖర్, పురుషోత్తం, చంద్రనారాయణ, సాగర్, ప్రభుదాస్, మురళి, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత రంగంలో రాణిస్తూ సేవలు అందిస్తున్న వారిని సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ.. సృజనతో ఫొటోగ్రఫీ రంగంలో రాణించవచ్చన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఫొటోగ్రఫీకి ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. క్లబ్, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శేఖర్, భగవాన్‌దాస్, గంప రమేశ్, రామచంద్రం, వేణు, సుభాష్ ఉన్నారు.

# రాజ్యాంగపర హక్కులను హరిస్తున్నారు

ఎదులాపురం : రాజ్యాంగపరంగా, చట్టపరంగా సంక్రమించిన హక్కులను సైతం పాలక ప్రభుత్వాలు కాలరాస్తూ రాజ్యాంగాన్ని సైతం దిక్కరిస్తున్నాయని మానవ హక్కుల వేదిక ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు ఆరోపించారు. ఈ నెల 27న ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న మానవ హక్కుల వేదిక ఆరవ మహాసభ కరపత్రాలను స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో గిరిజన ప్రాంతాల్లో ఓపెన్‌కాస్ట్ గనులు ఏర్పాటు చేస్తూ వారికి నిలువ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం వారికి అందించాల్సిన కనీస తాగు నీరు, వైద్యం, విద్యను సైతం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల ఉల్లంఘన, భవిశ్యత్తు కార్యాచరణ గురించి చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడానికి మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారంతా కూడా ఇందులో పాల్గొని సూచనలు, సలహాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ వేదిక జిల్లా అధ్యక్షుడు యస్.మల్లేష్, రైతు స్వరాజ్యవేదిక అధ్యక్షుడు బుర్రన్న, వేదిక మహిళా ప్రతినిధి సుగుణ, ఆర్,శ్రీను, టీ.శ్రీను, కనక వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాన్ని ప్రకటించాలి



ఆలేరు : నార్మాక్స్ పరిధిలోని పాల ఉత్పత్తి దారులకు లీటరుకు రూ.4ల పోత్సాహకాన్ని ప్రకటించాలని ఆలేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధి పాల సొసైటీల ఛైర్మన్ల సంఘం అధ్యక్షుడు ననబోలు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు పాలశీతలీకరణ కేంద్రం పరిధిలోని పాలసొసైటీ ఛైర్మన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విజయ డెయిరీకి ఇస్తున్నట్లుగానే లీటరుకు రూ.4ల ప్రోత్సాహకాన్ని నార్మాక్స్ పరిధిలోని పాల ఉత్పత్తి దారులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రోత్సాహకాన్ని ప్రకటించక పోవడంతో నార్మాక్స్ పరిధిలోని పాల ఉత్పత్తిదారులు ప్రైవేటు డెయిరీల వైపు మల్లుతున్నారని చెప్పారు. ప్రభుత్వం కరుణిస్తే 75వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోంద న్నారు. లీటరుకు రూ.4 ప్రోత్సాహకాన్ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మాణించారు. ఛైర్మన్లు దొంతిరి సోమిరెడ్డి, ఎం.సోమయ్య, డి.శేఖర్‌రెడ్డి, ఎస్.వెంకట నర్సింహారెడ్డి, పి.సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ - కార్యాలయం అన్ని శాఖలకు విస్తరించాలి



మహబూబ్‌నగర్ : కాగిత రహిత పాలనకు పాలమూరులో చేపట్టిన ఈ-కార్యాలయం అభినందనీయమని ఈ- కార్యాలయం ప్రాజెక్టు మేనేజరు మేఘూరాణి అన్నారు. ఆమె దిల్లీ నుంచి జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు ఈ-కార్యాలయం విస్తరించాలన్నారు. అనంతరం ఈఎండీ, ఈ-ఫైలింగ్, తదితర అంశాలపై వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ ఈ-కార్యాలయంలో మరిన్ని అంశాలు పొందు పర్చాల్సి ఉందన్నారు. స్పెసిమెన్ సిగ్నేచర్, బ్యాంకు లావాదేవీలు ఈ-కార్యాలయం ద్వారానే జరిపేలా కొత్త విధానాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టరేట్‌తో పాటు సీపీవో, డీపీవో కార్యా లయాల్లో ఈ-కార్యాలయం ప్రారంభించామన్నారు. నారాయణపేట ఉప కలెక్టర్ కార్యాలయం, మహబూబ్‌నగర్ ఆర్డీవో కార్యాలయాల్లోనూ ఈ విధానాన్ని విస్తరించి అనంతరం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపడు తున్నామని తెలిపారు. సమావేశంలో ఎన్ఐసీ డీఐవో ఎం.సత్యనారాయణమూర్తి, ఏడీఐవో బండి రవి, ఎల్‌డీఎం ప్రభాకర్‌షెట్టి, కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్, ఈఎండీ వాసుదేవరావు, ఈడీఎం మాదాసు కిశోర్, ఎన్ఐసీ సాంకేతిక సహాయకులు కిశోర్, నరేష్, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు తీర్చే వరకు సమ్మె విరమించం

మెట్టుగడ్డ : ఏళ్ల నాటి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని గ్రామీణ తపాలా ఉద్యోగులు తేల్చి చెప్పారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని ప్రధాన తపాలా శాఖ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగుతున్నది. జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న జీడీఎస్‌లు పట్టణంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. తపాలా కార్యాలయం నుంచి పాతబస్టాండ్ మీదుగా గడియారం చౌరస్తా చేరుకున్నారు. అనంతరం అక్కడి మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అక్కడినుంచి తిరిగి పాతబస్టాండ్, బోయపల్లిగేటు, తెలంగాణ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ పెద్దఎత్తున మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జీడీఎస్‌ల సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి కిషన్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయకార్యదర్శి ఉమాకాంత్, వెంకటేశ్, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులపై చూపుతున్న వివక్షను విడనాడాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు వేణుగోపాలచారి, అంజన్న, నరేశ్‌గౌడ్, సేవ్య, వెంకటేశ్, రవికాంత్, వేణు, తిరుపతయ్య, బాలస్వామి, గోవర్ధన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పలువురి మద్దతు : గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు పలు సంఘాలు, వివిధ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు. డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి, బుస్స చంద్రయ్యలు పాల్గొని సంఘీభావం తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను వెంటనే నెరవేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చేవరకు విశ్రమించొద్దు

కొత్తగూడెం : బీసీ సంఘాల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలు ఎక్కువ శాతం మంది ఉన్నా.. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్ రావాలని, బిల్లు సాధించుకునేంత వరకు పోరాటం ఆపొద్దని పిలుపునిచ్చారు.

కొత్తగూడెంలోని ప్రగతినగర్‌లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత సంఘం నాయకులపై ఉందన్నారు. సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. బీసీ కులాలన్ని ఏకతాటిపైకి వచ్చి పోరాడినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. జనాభాలో అధిక శాతం బీసీ కులాలే ఉన్నా అన్ని రంగాల్లో వారికి సంపూర్ణ న్యాయం జరగడం లేదన్నారు. బీసీల రాజ్యాధికారం రావాలంటే బీసీలోని అన్నీ కులాలు ఏకం కావాలని అప్పుడు హక్కులు సాధించుకోగలుగుతామన్నారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీ లంతా ఐక్యంగా కలిసి పోరాడితే సాధించలేనిదేదీ లేదన్నారు. మున్సిపల్ వె%ఎస్ చె%ర్మన్ రావి రాంబాబు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి ప్రభుత్వం తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందన్నారు.

పార్టీలకతీతంగా బీసీ కులాలన్నీ ఏకం కావాలన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల కిషోర్, గౌరవ సలహాదారుడు కొమరయ్య, కోశాధికారి ఎం.వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి లింగిశెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిండిపోళ్ల రామ్మూర్తి, తెలంగాణ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రామనాథం, బీసీ సంఘం నాయకులు దూడల బుచ్చయ్య, జ్వలిత, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సమస్యలను పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

కొత్తగూడెం : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను, బోధన రుసుం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కొత్తగూడెం రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శనను నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని విమర్శించారు. బడ్జెట్‌ను విడుదల చేసినా ట్రెజరీల్లో ఫ్రీజింగ్‌లో ఉంచటంతో విద్యార్థుల ఖాతాల్లోకి డబ్బులు రాలేదని ఆరోపించారు.

# రైతుల సంస్కృతి చిహ్నం పొలాల పండగ

### ఆదిమ గిరిజన సలహా సంఘం ఛైర్మన్ కనక లక్కేరావు



ఇంద్రవెల్లి : దేశానికి వెన్నెముకగా రైతులని, రైతులకు వెన్నెముకగా ఉండే ఎద్దులు పండగ అయిన పొలాల సంస్కృతికి చిహ్నామని ఆదిమ గిరిజన సలహా సంఘం ఛైర్మన్ కనక లక్కేరావు అన్నారు. పొలాల పండగను స్వంత గ్రామమైన ముత్నూర్ లో పండగను జరిపారు.

ఈ సందర్భంగా ఎద్దులను అలంకరణ చేసిన రైతులకు ప్రథమ బహుమతిగా రూ.3001, రెండవ బహుమతిగా రూ.2001 నగదు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో చేదోడు, వాదోడుగా ఉండే ఎద్దులను పొలాల పండగ రోజున అలంకరణ చేయడం, ఎద్దుల కోసం ప్రత్యేకంగా నైవేద్యం వండి తినిపించడం సంస్కృతిలో భాగమన్నారు. కంప్యూటర్ యుగంలో యంత్రాలతో వ్యవసాయ పనులు చేయడం వల్ల చాలమంది రైతులు ఎద్దులను పూజించడం మరిచి పోయారని అన్నారు.

మారుమూల ఈ పండగను ప్రజలు భక్తి శ్రద్దలతో జరుపుకోవడం అభినందనీమని అన్నారు. ఆయనతో పాటు గ్రామ పటేల్ హెరకుంర్ర జంగు, కే.గణేష్ పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు 1న మూకుమ్మడి సెలవు

ధన్వాడ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు1న మూకుమ్మడి సెలవులు పెడుతున్నట్లు టీఎస్ సీపీఎస్(ఈఎస్) జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన సీపీఎస్ పరిధిలోకి వస్తున్న పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో సామాజిక భద్రత లోపించి భవిష్యత్‌పై భయాందోళనలు నెలకొంటున్నాయన్నారు. తక్షణమే దీనిని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం సరియైన రీతిలో స్పందించని కారణంగా ఒకటో తేదీన నిర్వహించ తలపెట్టిన మూకుమ్మడి సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వీరు అందరూ వచ్చే నెల ఒకటిన సెలవు కోరుతూ సంబంధిత అధికారికి అర్జీలు సమర్పించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి

ఆదిలాబాద్ : రానున్న గణేశ్ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరకాల ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోలీసులకు రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ సూచించారు. ఈ మేరకు ఆయన దృశ్య శ్రవణ మాధ్యమంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి, నిర్మల్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీనివాస్, ఇతర అధికారులతో మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో 1787 వినాయక విగ్రహాలను ఈ సంవత్సరం ప్రతిష్టిస్తున్నారని, అందులో 561 మండపాలు సమస్యాత్మకమైనవని, 1226 సాధారణ ప్రాంతాల్లో ఉన్నాయని ఎస్పీ శ్రీనివాస్ డీజీపీకి వివరించారు. నిర్మల్ జిల్లాలో 1900 గణేష్ మండపాలు ఉండగా, అందులో 524 సమస్యాత్మకమైనవి, 1376 సాధారణ ప్రదేశాల్లో ఉంటాయని చెప్పారు. మండపాల వివరాలు తీసుకున్న అనంతరం డీజీపీ అనురాగ్ శర్మ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని భైంసా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతోపాటు, ఉట్నూర్ ప్రాంతాలు అత్యంత సున్నితమైనవి అయినందున, ఆయా ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి వాటిద్వారా గొడవలు తలెత్తకుండా అప్రమత్తమవ్వాలని సూచిం చారు. ఆటంకాలు కలుగజేస్తే, ఎంతటివారైనాసరే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇలాంటి వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని కూడా ఖాతరు చేయరాదని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు లక్ష్మీనారాయణ, సీతారాములు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తత అత్యవసరం

గణేష్ నవరాత్రుల్లో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల పోలీసుల విధుల నిర్వహణలో అప్రమత్తమే అత్యవసరమని ఆదిలాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల అధికారులతో డీపీవో కార్యాలయంలో సమావేశమయ్యారు.

ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల కమిటీలు, ఆయా కాలనీల్లోని పెద్దలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కార మార్గాలను తెలుసుకోవాలన్నారు. శాంతి కమిటీ సభ్యులకు కూడా బాధ్యతలు అప్పగిస్తే ఆటంకాలు తలెత్తే సమస్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీలు లక్ష్మీనారాయణ, సీతారాములు, ఉట్నూర్ డీఎస్పీ చంధ్రప్రభు, నిర్మల్ డీఎస్పీ మనోహర్‌రెడ్డి, భె%ంసా డీఎస్పీ అందె రాములు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### భద్రతారాహిత్యం తగదు

చండీగఢ్‌లో ఐఏఎస్ అధికారి కుమార్తెను బీజేపీ హర్యానా విభాగం అధ్యక్షుడి కుమారుడు, అతడి మిత్రుడు వెంబడించి అపహరణకు ప్రయత్నించడం, అతడి పట్ల పోలీసులు మొదట్లో ఉపేక్ష వహించడం మహిళల భద్రతారాహిత్యానికి అద్దం పడుతున్నది. ఈ నెల నాలుగవ తేదీ శుక్రవారం రాత్రి వర్ణిక కుందు అనే 29 ఏండ్ల యువతి చండీగఢ్‌లోని ఒక ప్రధాన వీధిలో కారు సొంతగా నడుపుకుంటూ తమ ఇంటికి పోతున్నప్పుడు బీజేపీ నేత సుభాష్ బరాలా కుమారుడు వికాస్, ఆయన మిత్రుడు ఆశిష్ ఆమెను తమ కారులో వెంబడించారు. ఆమె కారు ను వేగంగా నడుపుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేసేకొద్దీ, దుండగులు దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం వెంటబడ్డారు. వర్ణిక వెల్లడించిన వివరాల ప్రకారం- వారు అమె కారును అనేక చోట్ల అడ్డుకున్నారు. ఒకచోట తమ కారును అడ్డుపెట్టి ఆపగలిగారు. వారిలో ఒకరు ఆమె కారు దగ్గరకు వచ్చి కారు అద్దాలపై కొట్టడమే కాకుండా, తలుపు తెరవడానికి ప్రయత్నించాడు. వర్ణిక వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తూనే పోలీసులకు సమాచారం అందించడం వల్ల వారు వెంటనే వచ్చి కాపాడారు. పోలీసులు దుండగులు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తక్షణం స్పందించి ఆమెను కాపాడటం ప్రశంసనీయమే. వారు సమయానికి రాకపోతే తన పరిస్థితి ఎట్లా ఉండేదోనని బాధితురాలు కూడా అంటున్నారు. కానీ దుండగులను పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయిన తరువాత పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, ఆ తరువాత వారు నిర్వహించిన పాత్ర, కేసును నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలకు తావిస్తున్నది. దుండగులు ఒక యువతిని వెంటాడటం, కారు తలుపును తెరిచే ప్రయత్నం చేయడాన్ని బట్టి వారి దురుద్దేశం ఏమిటో తెలుస్తూనే ఉన్నది. కానీ పోలీసులు యువతిని వెంబడించారనే సాధారణ కేసు పెట్టి, వారిని అరెస్టు చేసిన కొద్ది గంటలలోనే బెయిల్‌పై విడుదల చేశారు. ఆ తరువాత కూడా ఆమెను అడ్డుకున్నారు అని మాత్రమే చేర్చారు. తనను అపహరించడానికి ప్రయత్నించారని ఆమె వెల్లడించలేదని పోలీసులు సమర్థించుకున్నారు. కానీ వారు తన కారు తలుపు తెరువడానికి ప్రయత్నించారని, తనను అపహరించాలనేది వారి ఉద్దేశమని స్పష్టమని ఆమె తన రాతపూర్వక ఫిర్యాదులోనే పేర్కొన్నారు. దుండగులు వర్ణికను వెంటాడిన రహదారిపై సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు మొదట అన్నారు. ఈలోగా దుండగుల తరఫున బాధితురాలికి వ్యతిరేకంగా దుష్ప్రచారం మొదలైంది. బీజేపీ నేత ఒకరు ఆ అమ్మాయి రాత్రి పూట బయటకు ఎందుకు వెళ్ళినట్టు అనే రీతిలో వ్యాఖ్య చేశారు. ఆమె ఫేస్‌బుక్‌లో పెట్టుకున్న మిత్రులతో దిగిన ఫొటోలను తప్పుడు అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. ఇంతలో నాయకులు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పత్రికల్లో, టీవీల్లో ప్రచారమై, ఒత్తిడి రావడంతో పోలీసులు తప్పనిసరై అపహర ణ యత్నం అని చేర్చి నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి వారిని అరెస్టు చేశారు. సీసీటీవీ దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి. వాటిలో వర్ణిక కారును దుండగుల కారు వెంటాడుతున్నట్టు స్పష్టంగా ఉన్నది. అయితే ఆమెను అడ్డుకున్న చోట మాత్రం కెమెరాలు పనిచేయడం లేదని అంటున్నారు. దుండగులను అరెస్టు చేసినప్పుడు వచ్చిన వైద్యుడు వారి నోటి నుంచి మద్యం సేవించిన వాసన వస్తున్నదని వెల్లడించారు. అయితే రక్త పరీక్ష చేయించు కోవడానికి వారు నిరాకరించారు. వారు మద్యం కొనుక్కున్న దృశ్యాలు కూడా లభ్యమయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనాలను కూడా పోలీసులు సేకరించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడటం సాధ్యం కాలేదు కానీ, వారికి ఆ ఉద్దేశం ఉన్నదనే ది స్పష్టం. బాధితురాలు ఒక ఉన్నతాధికారి కుమార్తె కనుక ధైర్యంగా నిలబడి న్యాయం కోసం పోరాడుతున్నారు. కానీ బీజేపీ హర్యానా శాఖ అధ్యక్షుడు తన కుమారుడికి అండగా నిలబడినందుకు, పార్టీ ఆయనను తప్పు పట్టడం లేదు. మొదట్లో పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించారు. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అయినందు వల్ల అధికార యంత్రాంగం కేంద్రం అజమాయిషీలో ఉంటుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వమైనా వెంటనే స్పందించి, అనుమానాలకు తావులేకుండా వ్యవహరించవలసింది. తమది భిన్నమైన పార్టీ అని బీజేపీ నేతలు అధికారంలోకి రాకముందే తరచు చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు కొడుకు చేసిన తప్పు కు తండ్రిని తప్పుపట్టడమేమిటని అంటున్నారు. నిజమే కానీ, రాజకీయ నాయకులు ఆదర్శ ప్రవర్తన కలిగి ఉండాలె.

## పతంజలికి పోటీగా ఆధ్యాత్మిక గురు స్టోర్స్



ముంబై : యోగా గురు రాందేవ్ బాబా పతంజలి స్టోర్లపై మరో ఆధ్యాత్మిక గురు పోటీకి వస్తున్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీశ్రీ రవిశంకర్, ఆయుర్వేదిక్ టూత్‌పేస్టులు, సబ్బులు విక్రయించడానికి 1,000 రిటైల్ స్టోర్లను త్వరలోనే ప్రారంభించబోతున్నారు. భారత్‌లో హెర్బల్ ఉత్పత్తులకు డిమాండ్ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రవిశంకర్ కూడా ఆయుర్వేదిక్ ఉత్పత్తుల స్టోర్లను లాంచ్ చేయబోతున్నట్టు తెలిసింది. దేశంలో రెండో అత్యంత ప్రతిష్టాతకమైన పౌర సత్కారం పొందిన శ్రీశ్రీ రవిశంకర్, క్లినిక్స్, ట్రీమెంట్‌మెంట్ సెంటర్లను కూడా లాంచ్‌చేయబోతున్నారు. దేశీయ కన్స్యూమర్ ఇండస్ట్రీలో ఆధిపత్య స్థానంలో ఉన్న బహుళ జాతీయ కంపెనీలకు ఇక పతంజలి నుంచి మాత్రమేకాక, శ్రీశ్రీ రిటైల్ స్టోర్ల నుంచి గట్టిపోటీ నెలకొనబోతుంది. ప్రజలు తమ రోజువారీ జీవనంలో ఆయుర్వేద ఉత్పత్తులను ఎక్కువగా వాడుతున్నారని, ప్రస్తుతం మార్కెట్ ప్లేయర్స్ అందిస్తున్న వాటికంటే భిన్నంగా తమ బ్రాండ్ ఉత్పత్తులను ఆఫర్ చేయనున్నట్టు శ్రీశ్రీ ఆయుర్వేద ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తేజ్ కట్పిటియా చెప్పారు.

''శ్రీశ్రీ తత్వ'' బ్రాండెడ్ స్టోర్లను ప్రారంభించ బోతున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ కంపెనీ మోడరన్ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ద్వారా హెల్త్ డ్రింక్స్, సబ్బులు, సుగంధాలు, సుగంధద్రవ్యాలును 2003 నుంచి విక్రయిస్తోంది. కానీ ప్రస్తుతం పలు ఆహార, గృహ కేటగిరీల్లో 300కు పైగా ఉత్పత్తులతో తమ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తున్నారు. ఈ ఉత్పత్తులను కూడా భారత్‌లో మూడు తయారీ యూనిట్లలో ఇన్-హౌజ్‌గానే ఉత్పత్తిచేస్తున్నారు. మరోవైపు ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం హిందూస్తాన్ యూనిలివర్ కూడా ఆయుష్ బ్రాండులో ఆయుర్వేదిక్ పర్సనల్ కేర్ ఉత్పత్తులను రీలాంచ్ చేసింది. డాబర్ కూడా తన తొలి ఆయుర్వేదిక్ జెల్ టూత్‌పేస్ట్‌ను డాబర్ రెడ్ ప్రాంచైజ్ కింద ఆవిష్కరించింది.

## భారత సంతతి ఎడిటర్‌పై వేటు



న్యూయార్క్: భారత సంతతికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, లాస్‌ఏంజెల్స్ టైమ్స్ ఎడిటర్ దేవన్ మహ రాజ్‌పై పత్రిక యాజమాన్యం వేటువేసింది. 28 ఏళ్ల పాటు లాస్‌ఏంజెల్స్ టైమ్స్‌లో పనిచేస్తున్న మహరాజ్ 2016 నుంచి పత్రిక ఎడిటర్, పబ్లిషర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయనతో పాటు పలువురు సీనియర్ ఎడిటర్లను కూడా సంస్థ నుంచి తొలగించారు.

ట్రినిడాడ్‌కు చెందిన మహరాజ్ 1989 సమ్మర్ ఇంటర్న్‌గా పత్రికలో తన జర్నలిస్ట్ కెరీర్ ప్రారంభించారు. అనంతరం లాస్‌ఏంజెల్స్, తూర్పు ఆఫ్రికాలో రిపోర్టర్‌గానూ సేవలందించారు. ఆపై అసిస్టెంట్ ఫారెన్ ఎడిటర్, బిజినెస్ ఎడిటర్, మేనేజింగ్ ఎడిటర్ బాధ్యతలను నిర్వర్తించారు.

మహరాజ్ సంపాదకత్వంలో పత్రిక మూడు ప్రతిష్టాత్మక పులిట్జర్ ప్రైజ్‌లను గెలుచుకోవడం గమనార్హం. డిజిటల్ దిశగా మళ్లే క్రమంలో ఖర్చు తగ్గించుకోవడం కోసమే వీరిపై పత్రిక యాజమాన్యం వేటువేసింది.

## మా ఫ్రాంచైజీ పేరు మార్చుకుంటాం..!

న్యూఢిల్లీ: ఫిక్సింగ్ ఆరోపణలతో రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొని తిరిగి ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ పేరును మార్చుకునే యోచనలో ఉంది. ఈ మేరకు పేరు మార్చుకుని బరిలోకి దిగేందుకు అనుమతి ఇవ్వాలని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ)ని కోరింది. దీనిలో భాగంగా బీసీసీఐకి లేఖ రాసింది. దాంతో పాటు తమ సొంత వేదిక జైపూర్ ను కూడా మార్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని విన్నవించినట్లు సమాచారం

మరొకవైపు కింగ్స్ పంజాబ్ ఎలెవన్ కూడా సొంత వేదిక మొహాలీ నుంచి తరలిపోయేందుకు యత్నాలు చేస్తోంది. ఇండోర్ ను తమ సొంత మైదానంగా మార్చుకునే పనిలో ఉంది. గతంలో మొహాలీ క్రికెట్ అసోసియేషన్ నుంచి కింగ్స్ పంజాబ్ కు ఆశించిన స్థాయిలో సహకారం లభించకపోవడంతో వేదికలో మార్పుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.

## ఎయిర్‌ఏసియా ఆఫర్, టిక్కెట్ ధరెంతంటే..

న్యూఢిల్లీ : మలేషియా బడ్జెట్ ఎయిర్‌లైన్స్ ఎయిర్‌ఏసియా ప్రమోషనల్ స్కీమ్ ప్రారంభించింది. ఈ ప్రమోషనల్ స్కీమ్‌లో పరిమిత కాల వ్యవధిలో ఎంపికచేసిన వన్-వే విమానాలకు టిక్కెట్‌ను రూ.999కే విక్రయించనున్నట్టు పేర్కొంది. ఈ టిక్కెట్ ధరలోనే అన్ని ఛార్జీలు కలిపి ఉంటాయి. "7 డేస్ ఆఫ్ మ్యాడ్ డీల్స్" పేరు మీద ఈ ప్రమోషనల్ స్కీమ్‌ను ఎయిర్‌ఏసియా ఆఫర్ చేస్తోంది.

ఈ స్కీమ్ కింద విమాన ప్రయాణికులు అడ్వాన్స్ బుకింగ్స్ చేపట్టాల్సి ఉంటుందని ఎయిర్‌ఏసియా తన వెబ్‌సైట్లో చెప్పింది.

ఈ ఆఫర్ 2018 ఫిబ్రవరి 26 నుంచి 2018 ఆగస్టు 28 వరకు ప్రయాణాలకు అందుబాటులో ఉంటుంది.

వెబ్, ఎయిర్‌ఏసియా మొబైల్ యాప్ ద్వారా 2017 ఆగస్టు 27 వరకు ఈ 7-డే సేల్ కింద బుకింగ్స్ చేపట్టవచ్చు.

"ప్రమోషనల్ స్కీమ్ కింద అందించే సీట్లు పరిమిత సంఖ్యలో ఉన్నాయి. అన్ని విమానాలకు ఈ స్కీమ్ వర్తించదు. కొత్త కొనుగోళ్లకు మాత్రమే ఇది అందుబాటులో ఉంటుంది" అని ఎయిర్‌ఏసియా తన వెబ్‌సైట్‌లో తెలిపింది.

ఈ ప్రమోషనల్ స్కీమ్ కిందనే భువనేశ్వర్-కోల్‌కత్తా, గోవా-బెంగళూరు, గౌహతి-ఇంఫాల్, హైదరాబాద్-బెంగళూరు, కొచ్చి-బెంగళూరు మార్గాల టిక్కెట్ ధర రూ.1,099గా ఉంది.

## కవి సమయం

### ప్రేమను ప్రేమతో బ్రతికించండి

గెలిచినప్పుడు 'జ్ఞాపకాలు' మిగులుతాయి!
ఓడినప్పుడు 'అనుభవాలు' మిగులుతాయి!
కాని, గెలుస్తామో, ఓడుతామో తెలియని,
'ప్రేమలో' పడితే కన్నీళ్ళే మిగులుతాయి!
తెలియని బంధం, తెలివిగా చుట్టుకుంటుంది!
అందాన్నిఆరాదించాలేగాని, అనుభవించడానికి చూడకూడదు!
ఆడదాని మనసు అరిటాకువంటిది!
'ప్రేమ' మనస్సులో ఒక్కసారే పుడుతుంది!
'ప్రేమ' ప్రేమను గెలిపిస్తుందంటారు!
నిస్వార్థమైన ప్రేమలు నిలువుటద్దాలకు సాక్ష్యాలు!
మగవాళ్ళ ప్రేమలో స్వార్థము ఉంటుంది!
ఆడదాని ప్రేమ స్వార్థరహితంగా ఉంటుంది!
అందుకే ప్రేమ సాగరములో మునిగే,
యువతీ యువకుల్లారా!
మిమ్మల్ని మీరు 'ప్రేమ' ముసుగుల్లో మునిగిపోకుండా,
'ప్రేమ'ను 'ప్రేమతో' బ్రతికించండి!

రచయిత : వేగి నూకరాజు

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: విదియ రా.9.58; పుబ్బ మ.3.54; రా.వ.11.08ల 12.44.

బుధవారం 23-08-2017

**మేషం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిథునం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచి కేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

**కర్కాటకం** : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘం లోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు.

## కష్టాలను తీర్చే శ్రీ జగదాంబ మాత

### సంకీర్తన



మహారాష్ట్రలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన ఒక పుణ్య స్థలాన్ని మీకు పరిచయం చేస్తున్నాం. మహారాష్ట్రలో ఉన్న ముఖ్యమైన పట్టణాల్లో ఒకటైన అహ్మద్‌నగర్‌కు సమీపంలోని మొహాదే అనే ప్రాంతం ఉంది. ఇక్కడ శ్రీ జగదాంబ మాతా ఆలయం ఉంది.


ఈ మాతను దర్శించు కునే భక్తులకు కోరిన కోర్కెలు, కష్టాలు తీరుతాయని బలమైన విశ్వాసం.

ఈ ఆలయం ఇక్కడ వెలిసేందుకు ఒక భక్తుడే ప్రధాన కారణం. అతని పేరే.. బన్సీ దహిఫలే. శక్తిపీఠాల్లో ఒకటైన మాహుర్ఘర్ అనే ప్రాంతంలో వెలసిన రేణుకా మాతకు తీవ్ర భక్తుడు. ప్రతిసారి అక్కడకు వెళ్లే భక్తుడు తమ గ్రామానికి వచ్చి వెలియాల్సిందిగా ప్రార్థించేవాడు.

ఆయన కోర్కె ప్రకారం ఒక రోజు దహిఫలే కలలోకి వచ్చిన రేణుకా మాత.. ఆ గ్రామంలోని కొండ శిఖరంపై వెలసివున్నట్టు చెప్పింది. అప్పటి నుంచి భక్తుడు అక్కడకు వెళ్లి పూజలు చేసి, ప్రార్థినలు చేయసాగాడు. రేణుక మాత మరో రూపమే శ్రీ జగదాంబ మాత పేరుగాంచింది. గురు రిషేదర్, గురు మచేంద్రనాథ్, కానిఫ్ నాథ్, కాహినాథ్, జాలింగర్ నాథ్ నాగనాథ్ అనే ప్రముఖులు ఈ ఆలయానికి వచ్చి ాతను దర్శించుకున్నారు. ఆశ్వని నక్షత్రం, ఏకాదశి రోజున శ్రీ జగదాంబ మాతకు ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆలయంలో లిఖించిన శిలాఫలకాలపై శ్రీజగదాంబ మాత తన శక్తిపీఠం వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది.

ఈ ఆలయానికి సమీపంలో శివాలయం ఉంది.

దీనికి ఆనుకుని ఉన్న కోనేరులో పుణ్యస్నానం చేసిన తర్వాతే శ్రీ జగదాంబ మాతను దర్శనం చేసుకుమని భక్తులు చెపుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## పాలసీ డబ్బులు చెల్లించండి

మహబూబ్‌నగర్ : పాలసీదారు వారసుడికి బీమా డబ్బులు రూ.90 వేలు సాలీనా 12 శాతం వడ్డీతో చెల్లించాలని బజాజ్ అలియాంజ్ బీమా సంస్థను ఆదేశిస్తూ జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు అనురాధ, సభ్యురాలు నిర్మల తీర్పు చెప్పారు. కొడంగల్ మండలం రావులపల్లికి చెందిన నర్సప్ప దాఖలు చేసిన ఈ ఫిర్యాదు పూర్వ వివరాలు ఇలా.. ఆయన తల్లి లక్ష్మమ్మ బజాజ్ అలియాంజ్‌లో 15.04.11న రూ.90 వేల జీవిత బీమా పాలసీ తీసుకున్నారు. ఆమె 25.11.12న చనిపోగా దానికి సంబంధించిన పత్రాలు జతపరిచి పాలసీ డబ్బుల కోసం నర్సప్ప దరఖాస్తు చేశారు. ఫలితం లేకపోవడంతో న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు జారీ చేయించారు. అయినా స్పందించకపోవడంతో ఫోరంను ఆశ్రయించారు. నోటీసులు అందుకున్న బజాజ్ అలియాంజ్ వారు ఏ కారణం వల్లో ఫోరం ముందు హాజరు కాలేదు. దాంతో ఫిర్యాదుపై విచారణ జపిన ఫోరం పై విధంగా తీర్పు వెలువరించింది.

## పదో వేతన ఒప్పందాలను అమలుచేయాలి: ఇఫ్టూ

కొత్తగూడెం : పదో వేతన ఒప్పందాలను అమలు చేసి, సర్వోన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించాలని, బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఎన్‌సీడబ్ల్యూఏ ద్వారా వేతనాలను వర్తింపచేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య తెలిపారు. ఇఫ్టు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం జనవరి 19న విడుదల చేసిన జీవో ప్రకారం కనీస వేతనాలను చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వును విడుదల చేసిందని దీన్ని ఒప్పంద కార్మికులు అంగీకరించరన్నారు. సమాన వేతనం చెల్లించడం అంటే ఎన్‌సీడబ్ల్యూఏను అమలు చేయడమని, ఉద్యమంపై నీళ్లు చల్లడానికే సింగరేణి కేంద్ర ఉత్తర్వును ఆమోదిస్తున్నట్లు ప్రకటన చేసిందని ఆరోపించారు. పదో వేతన ఒప్పందంలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు అలవెన్సులు, సమానవేతన చట్టం ప్రకారం అమలు జరిగేలా కేంద్రం, బొగ్గు గనుల యాజమాన్యాలపై ఒత్తిడి చేయాల్సిన బాద్యత కేంద్రసంఘాలపై ఉందన్నారు. కార్మిక హక్కులకై పోరాటం చేయడానికి నేషనల్ ఫ్లాట్‌ఫాం ఆఫ్ కోల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎన్‌పీసీసీడబ్ల్యూయూ) ఏర్పడిందని, దీని ఆధ్వర్యంలో పదవవేతన ఒప్పందం అమలుకు ఉద్యమాలు చేస్తామన్నారు. ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి డి.ప్రసాద్, నాయకులు కొండపల్లి శ్రీను, మధుసూదన్‌రెడ్డి, ఇఫ్టూజిల్లా నాయకుడు పి.సతీష్ పాల్గొన్నారు.

### రాశివనంలో అందరిని భాగస్వాములు చేయాలి

కామారెడ్డి : రాశివనం ఏర్పాటులో అందరిని భాగస్వాములు చేయాలని అధికారులు, అధ్యాపకులకు జిల్లా పాలనాధికారి సత్యనారాయణ సూచించారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న రాశివనం పనులను కలెక్టర్ పరిశీలించారు. రాశుల ప్రకారం నాటే మొక్కల స్థలాలతోపాటు, ఇతర మొక్కల పెంపకానికి గుర్తించిన స్థలాలను పరిశీలించారు. చదును చేసిన స్థలాన్ని చూశారు. చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిధులను ఇందులో భాగస్వాములను చేయాలన్నారు.

## సీతారాములవారికి నిత్య కళ్యాణోత్సవం



భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామివారు ముత్తంగి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు పులకించారు. ముత్యాలతో పొదిగిన వస్త్రాలంకృతులైన స్వామివారు చూడ ముచ్చటగా సాక్షత్కరించారు. మూలవిరాట్‌కు అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. వైదిక పెద్దలు క్షేత్ర విశిష్టతను ప్రవచనం చేసి వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం జరిపారు. కంకణ ధారణ జరిపి కన్యాదానం నిర్వహించి ప్రవరను పఠించారు. సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ కడు రమణీయంగా జరిగింది. ఉప ప్రధానార్చకులు రామస్వరూప్ నేతృత్వంలో సాగిన నిత్య కల్యాణ క్రతువు కమనీయమై నిలిచింది. మాంగళ్య ధారణ నిర్వహించి తలంబ్రాల వేడుకను జరిపారు. దర్బారు సేవ మంత్రముగ్ధులను చేసింది. నగల మ్యూజియంతో పాటు అద్దాల మండపాన్ని దర్శించుకున్న భక్తులు తన్మయులయ్యారు.

## సిద్ధిరామేశ్వరాయలంలో భక్తుల రద్దీ

భిక్కనూరు : మండలంలోని ప్రసిద్ధ భిక్కనూరు సిద్ధిరామేశ్వరాయంలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం తర్వాత వచ్చే అమావాస్య కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ప్రధాన మండపంలో విశేషార్చనలు నిర్వహించారు. ఆదివారం రాత్రి ప్రారంభమైన మాసభజనలు సోమవారం ఉదయం వరకు కొనసాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భజన బృందాలు స్వామివారిని కీర్తిస్తూ ఆలపించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దాతకు సన్మానం: సిద్ధిరామేశ్వరాయలనికి భక్తుల విరాళాలు కొనసాగుతూనే ఉన్నాయి.

జనగామకు చెందిన హన్మయ్యగారి పాపిరెడ్డి ఆలయాభివృద్ధి కోసం రూ. 51 వేల విరాళం అందజేశారు. ఆయనను ఆలయ ఈవో శ్రీధర్ సన్మానించారు. భక్తులు మరింత మంది స్పందించాలని కోరారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు లింబాద్రి, మహిపాల్‌రెడ్డి, నాగభూషణం, రాజమౌళి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కేంద్రాల్లో అధికారుల తనిఖీలు



ఇందూరు : ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కేంద్రాలపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పరిశీలన చేశారు. మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తున్న బియ్యం సన్నవి అయినప్పటికి వండిన తర్వాత అన్నం మాత్రం దొడ్డుగా మారుతోంది. ఇదే సమయంలో బియ్యంలో పురుగులు, రాళ్లు వస్తున్నాయి. ఈ విషయమై ఆదివారం(ఈనాడు మినీలో)బియ్యం సన్నగా.. అన్నం దొడ్డుగా అనే శీర్షికన కథనం ప్రచురించటం జరిగింది. దీనిపై స్పందించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పరిశీలన చేయాలని ఆదేశించారు. దీంతో అన్ని మండలాల తహసీల్దార్లు తమ పరిధిల్లోని ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన కేంద్రాల్లో తనిఖీలు జరిపారు. సరఫరా అవుతున్న బియ్యంతో పాటు విద్యార్థులకు వండి పెడుతున్న అన్నాన్ని పరిశీలించారు. పలుచోట్ల లోటుపాట్లను గుర్తించినట్లు సమాచారం. డీఆర్వో వినోద్ కుమార్ నగరంలోని పాములబస్తీతో పాటు పలు పాఠశాలలను తనిఖీ చేశారు. ఓ పాఠశాలలో మెనూ ప్రకారం గుడ్డు పెట్టకపోగా నిర్వాహకులపై మండిపడ్డారు. మంగళవారం తిరిగి విద్యార్థులకు గుడ్డుని అందించాలని సూచించారు. ఇదే తరహాలో జిల్లాలోని పలు పాఠశాలల్లో గుర్తించినట్లు సమాచారం. పరిశీలన అనంతరం జిల్లావ్యాప్తంగా పరిశీలన చేసిన నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు.

## రుబెల్లా టీకాపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు



మహబూబ్‌నగర్ : మీజిల్స్ రుబెల్లా టీకాపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తల్లిదండ్రులు నమ్మొద్దని జిల్లా వై%ద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. జిల్లాకు వచ్చిన రుబెల్లా టీకీకరణ జాతీయ పరిశీలకులు డా.నారాయణ్‌లమ్‌సాల్, రాష్ట్ర పరిశీలకులు డా.మీసామ్ అబ్బాస్, యునిసెఫ్ ప్రతినిధి డా.మోయిన్‌లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమయ్యారు. వారు క్షేత్రస్థాయిలో గుర్తించిన విషయాలను అధికారులతో చర్చించారు. జిల్లాలో కొన్నిచోట్ల టీకాపై తప్పుడు ప్రచారం జరుగుతుందని, దానిని నిలువరించేందుకు ప్రయత్నించాలని కోరారు. దీంతోపాటు కార్యక్రమంపై పాఠశాల విద్యాశాఖ పర్యవేక్షణ పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. రుబెల్లా టీకా ఇవ్వడం కారణంగా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను నిలువరించేందుకు అవకాశం ఉందని చెప్పారు. చాలా మంది తల్లిదండ్రులు టీకా వేయడం వల్ల పిల్లలకు ఏదో అవుతుందని భయపడుతున్నారని అన్నారు. టీకా ఇవ్వడం కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రావని, వై%ద్య ఆరోగ్యశాఖ సిబ్బంది దగ్గర ఉండి పరిశీలన చేసి టీకాలు వేస్తారని చెప్పారు. తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు పిల్లలందరికి తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రజిని, మాస్‌మీడియా అధికారి డా.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

కోదాడ : కోదాడ పట్టణ పరిధిలోని రామిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల విజిలెన్స్ డిప్యూటీ కార్యదర్శి ఎజాజ అహ్మద్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. తల్లిదండ్రుల అభిప్రాయాన్ని ఆయన తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కరవ-య్యాయని, పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉందని, ఎలాంటి రక్షణ లేదని తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మా పిల్లలను అన్ని సౌకర్యాలు ఉన్న భవనంలోకి మార్చాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 5, 6, 7 తరగతుల్లో కేవలం 120 మంది విద్యార్థులకు సరిపడే భవనాన్ని తీసుకున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం రెండు సెక్షన్‌తోపాటు అదనంగా 8వ తరగతి చేర్చడంతో 320 మంది విద్యార్థినులు పెరిగారని తెలిపారు. ఈ భవనం సరిపోకపోవడంతో రామిరెడ్డిపాలెంలో ఉన్న పాఠశాల భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. కాగా అక్కడ కూడా భవనం సరిపోకపోవడంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని 10రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలో నూతన భవనం కోసం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు జలీల్ అహ్మద్, ఉస్మాన్‌అలీ, కాశయ్య, మహ్మద్ రబ్బానీ, ఎం.ఎ.నయీం, అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థను మట్టిలో కలిపితే వూరుకోం

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్

కామారెడ్డి : రెవెన్యూ వ్యవస్థను మట్టిలో కలిపితే వూరుకోమని, అవసరమైతే మట్టిలో కలిసిపోయేందుకు సిద్ధమని తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఈఎస్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన జిల్లా వీఆర్వోలు, వీఆర్‌ఏల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెవెన్యూ శాఖ అవినీతి ముద్ర వేసుకుందని, దానిని కూకటి వెళ్లతో పెకిలిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు రెవెన్యూశాఖను బంతిలా ఆడుకుంటున్నారని ఆరోపించారు. స్వార్థం, వ్యక్తిగతం కోసం వ్యవసాయశాఖలో విలీనం చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. దళారుల మధ్యవర్తిత్వంతోనే అవినీతి మచ్చ పడిందన్నారు. వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు మాట్లాడుతూ...గ్రామ రెవెన్యూ వ్యవస్థకు వీఆర్వోలు, వీఆర్‌ఏలే కీలకమన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో అన్నిశాఖలకు కార్యాలయాలు ఉన్నా వీఆర్వోలకు కనీస వసతులు కరవయ్యాయన్నారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు ర్యాలీగా జిల్లా పాలనాధికారి కార్యాలయానికి వెళ్లారు. జేసీ సత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోతీసింగ్, జిల్లా తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడు అమీన్ సింగ్, ఉపాధ్యక్షుడు బాసిత్, కామారెడ్డి, నిజామాబాద్ వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, భూపతిప్రభు, వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, చెన్నారెడ్డి, సంతోష్‌రెడ్డి, హన్మాండ్లు, నరేంద ర్‌రెడ్డి, శాంతయ్య, బలరాం, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తగదు

నిజామాబాద్ : జిల్లాలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి అన్నారు. జిల్లా తెదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తీసుకుకొచ్చి ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సరిపడే నీరందిస్తామని ప్రభుత్వం చెబుతుంతుండటం సంతోషించదగ్గ విషయమన్నారు. కానీ నిజామాబాద్ జిల్లాకు ఎందుకు నీరందించలేకపోతున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఇంత మంది ప్రజాప్రతినిధులున్నా జిల్లా రైతులకు నీరు అందించడంలో దృష్టి సారించడం లేదని వాపోయారు. ప్రతి జిల్లాలో చేపట్టే ప్రాజెక్టు నిర్మాణ పనుల పై ప్రభుత్వం రివ్యూలు నిర్వహిస్తోందని, మరి జిల్లాలో నిర్మించబోయే ప్రాజెక్టులపై రివ్యూలు ఎందుకు జరపడం లేదన్నారు. ఆన్‌గోయింగ్ కింద 20, 21, 22 పనులు చేయడమే లేదని, ఇప్పటి వరకు 21వ ప్యాకేజీ మొదలు పెట్టలేదన్నారు. మంచిప్ప ప్రాజెక్టు 3 టీఎంసీలతో నిర్మించాలా.. లేక 5 టీఎంసీలతో నిర్మించాలా.. అనే అంశంపై తర్జనబర్జనలో ఉన్నారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని, ఇప్పుడు చేస్తే ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెడుతారని ప్రశ్నించారు. ఇదంతా కాలయాపన చేయడానికే అన్నారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్టు



సూరాపేట :రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడే అంతరాష్ట్ర దొంగను సూర్యాపేటలో అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి 75 గ్రాముల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి పట్టా గొలుసులు, చేతి గడియారాలు, రూ.5 వేల నగదు, ఒక బుల్లెట్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సూర్యాపేట డీఎస్పీ సునీతా మోహన్ స్థానిక పట్టణ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా అశోక్‌నగర్‌కు చెందిన ఠాకూర్ భరత్‌సింగ్ అలియాస్ రోహిత్‌సింగ్ అలియాస్ బన్నీని పోలీసులు సోమవారం స్థానిక హైటెక్ బస్టాండు వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించడంతో సూర్యాపేటలో పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. ఈ ఏడాది జూన్ 27న రాత్రి సూర్యాపేట కృష్ణానగర్ కాలనీలోని ఆంధ్రయ్య అనే వ్యక్తి ఇంటి తాళాలు స్క్రూ డ్రె%వర్ సాయంతో పగులగొట్టాడు. బీరువాలోని మూడున్నర తులాల బంగారు నక్లెస్, జూకాలు, ఒక తులం బంగారు చైన్, 10 తులాల వెండి గొలుసులు చోరీ చేశాడు. తిలక్‌నగర్ బ్రాంచ్ లోని మణప్పురంలో తాకట్టు పెట్టి రూ.74 వేలు తీసుకొని జల్సాలకు వాడుకున్నాడు. జులై 18న రాత్రి కృష్ణానగర్ కాలనీలోని వసంతకుమార్ ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 6 జతల బంగారు చెవి దిద్దులు, బుట్టాలు, ఒక బంగారు రింగు దొంగిలించాడు. వీటిని బాగ్‌లింగంపల్లి మణప్పురం బ్రాంచ్‌లో తాకట్టుపెట్టి రూ.21 వేలు తీసుకున్నాడు. తాజాగా ఆగస్టు 5న రాత్రి బాలాజీనగర్‌లోని షేక్ శమీమ్ సుల్తాన ఇంటి తాళం పగులగొట్టి ఒక జత చెవి దిద్దులు, మూడు చేతి గడియారాలు, రూ.15 వేల నగదుతోపాటు బుల్లెట్ వాహనాన్ని చోరీ చేశాడు. బుల్లెట్ వాహనంలో పెట్రోల్ అయిపోవడంతో చౌటుప్పల్ సమీపంలోని కోయలగూడెం గ్రామ శివారులో వదిలి వెళ్లాడు.

బస్సులో హైదరాబాద్ చేరుకొని చెవి దిద్దులు సికింద్రాబాద్‌లో రూ.11 వేలకు విక్రయించాడు. విచారణలో వెల్లడె%న విషయాల ఆధారంగా నిందితుడిని హైదరా బాద్‌కు తీసుకెళ్లి మణప్పురం గోల్డ్ ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టుపెట్టిన బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చి నట్లు డీఎస్పీ వివరించారు.

కేసు పరిశోధనలో ఇన్‌స్పెక్టర్ మొగలయ్య, నేరవిభాగం ఎస్సై డేనియల్ కుమార్, ఐడీ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో బాల్‌గేమ్స్ సందడి



వర్గల్ : వర్గల్ నవోదయ విద్యాలయంలో సోమవారం క్లస్టర్ స్థాయి బాల్‌గేమ్స్ జట్ల ఎంపికకు పోటీలు నిర్వహించారు. ఎంపిక కోసం నిర్వహించిన పలు ఆటల్లో విద్యార్థులు పోటాపోటీగా తలపడ్డారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలు ఉదయం ఘనంగా ప్రారంభించారు. నవోదయ విద్యాలయ సమితి విశ్రాంత ఉప కమిషనర్ సదగోపన్, విశ్రాంత సహాయ కమిషనర్, జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్.రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మొదట క్రీడల పతాకావిష్కరణ చేపట్టారు. అనంతరం తెలంగాణలోని వివిధ జిల్లాల నవోదయ నుంచి వచ్చిన విద్యార్థులు కవాతు నిర్వహించగా అతిథులు వందనం స్వీకరించారు. తర్వాత విద్యార్థులు క్రీడా జ్యోతితో పరుగు తీసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యాలయం 6వ తరగతి విద్యార్థిని దీప్తి చేసిన భరతనాట్యం వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

ఆపై విద్యార్థినులు బోనాల పాటపై చేసిన జానపద నృత్యం అలరించింది. ఈ సందర్భంగా సదగోపన్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల్లో ఆటలు కూడా ఓ భాగమన్నారు. ప్రస్తుతం మీట్‌లో పాల్గొంటున్న విద్యార్థులంతా గెలుపోటములకు అతీతంగా తమలోని ప్రతిభను చాటాలన్నారు. నవోదయ విద్యాలయాలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నాయని, అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఎన్ఎస్.రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యుడు పోచయ్య, గౌరారం ఎస్సై శ్రీధర్, ఉప ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వ్యాయామోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోటీలు: నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్(తెలంగాణ, ఆంధ్ర, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి) స్థాయిలో నిర్వహించే హ్యాండ్‌బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ క్లస్టర్ 14, 17, 19 సంవత్సరాలలోపు విభాగాల జట్ల ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా విద్యాలయం పీఈటీలు ఆరీఫ్, హేమలత ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా క్రీడా సంఘాల నుంచి వచ్చిన వ్యాయామోపాధ్యాయులు పోటీలను నిర్వహించారు. క్రీడాంశాలు, విద్యార్థుల వయస్సుల వారీగా, బాలబాలికల విభాగాల్లో ఆటలు నిర్వహిస్తున్నారు. ఇందులో చక్కటి ప్రతిభ చాటిన విద్యార్థులతో ఆయా జట్లను తయారు చేయనున్నారు. విద్యాలయంలోని 400 మీటర్ల ట్రాక్ మైదానంలో వివిధ విభాగాల్లో హ్యాండ్‌బాల్, సమావేశ మందిరంలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ మైదానాలలో ఆయా ఆటలను నిర్వహించారు.

పోటీలలో తెలంగాణలోని 9 నవోదయ విద్యాలయాల నుంచి మొత్తం 153 మంది బాలురు, 114 మంది బాలికలు పాల్గొన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయి నవోదయ పోటీలు, భారత పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్ఐ) పోటీల్లో పాల్గొన్న 17 మంది విద్యార్థులు సైతం వీరిలో ఉన్నారు. విద్యార్థులతో పాటు 23 మంది ఎస్కార్ట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం హ్యాండ్‌బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ అంశాల్లో ఒక్కోదానిలో ఆరు చొప్పున మొత్తం 30 జట్లు ఎంపిక చేయనున్నారు.

# కాలాన్ని బట్టి మాయిశ్చరైజింగ్

శరీరంలో చర్మం చాలా సున్నితంగా మరియు పెలుసుగా ఉంటుంది. మీ చర్మం కోసం జాగ్రత్తలు తీసుకొనేప్పుడు తగినంత ఎక్స్‌ట్రా కేర్ తీసుకోవడం చాలా అవసరం. చర్మం సంరక్షణలో ఏది పడితే అది లోషన్లు కానీ, మాయిశ్చరైజర్లు కానీ అప్లై చేయకూడదు. సీజన్ బట్టి ముఖ చర్మంలో కొన్ని సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది కాబట్టి, కాలాన్ని బట్టి, మాయిశ్చరైజర్స్, ఫేస్ క్రీములు లోషన్లు ఎంపిక చేసుకోవాలి.

ముఖ్యంగా చర్మంలో ఏర్పడే ఇన్ఫెక్షన్స్ మొదలు కొని రియాక్షన్స్ వరకూ అన్ని సమస్యలను చర్మం ఎదుర్కొంటుంది. చర్మంలో వివిధ రకాల కణాలు, కణజాలాలు కలిగి ఉంటుంది. నార్మల్ స్కిన్ పరిస్థితి బట్టి ఆయిల్ స్కిన్ మరియు డ్రై స్కిన్ మీద స్పందిస్తుంటుంది. ఒక వేళ మీది సెన్సిటివ్ స్కిన్ అయినట్లె%తే పరిస్థితి బట్టి మీరు చాలా డిఫరెంట్ జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది.

**చర్మానికి మాయిశ్చరైజింగ్:** మీ చర్మం తత్వం ఎలాంటిదైనా, సరే చర్మానికి కాలాన్ని బట్టి, అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. చర్మానికి మీరు ఏం అప్లై చేసిన చర్మం హైడ్రేట్‌గా మారుతుంది . ముఖ్యంగా చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా మరియు ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. ఎల్లప్పుడూ చర్మాన్ని హైడ్రేషన్‌లో మరియు కాంతివతంగా ఉంచుకోవడానికి వివిధ కారణాలున్నాయి . చర్మం ఎల్లవేళలా మాయిశ్చరైజర్‌గా ఎందుకు ఉంచుకోవాలనేదానికి ఈ క్రింది కొన్ని కారణాలను తెలపడం జరిగింది.

**రేడియంట్ స్కిన్:** చర్మానికి తేమగా ఉంచుకోవడం వల్ల ఎల్లప్పుడు, చర్మం తేమగా మరియు కాంతివంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఒక మంచి మాయిశ్చరైజింగ్ ను ఉపయోగించి చర్మంను ఎప్పుడూ తేమగా ఉంచుకోవాలి . అలా రెగ్యులర్‌గా చేసినప్పుడు, చర్మం కాంతివంతంగా మారుతుంది.

**రసాయనిక ఉత్పత్తులను నివారించాలి:** చర్మం కొన్ని రకాల రసాయనాలు పడవు. ముఖ్యంగా బయో కెమికల్స్ రియాక్షన్‌ను ఇస్తాయి. మీ చర్మం సరిగా హైడ్రేషన్ చెందకుండా ఉన్నట్లైతే, అప్పుడు ఇటువంటి రియాక్షన్స్ చర్మానికి హాని కలిగిస్తాయి. అటువంటి దుష్ప్రభావాలను నివారించాలంటే ఎల్లప్పుడూ చర్మంను తేమగా ఉంచుకోవాలి.

**కణజాలాలను మరమత్తు చేస్తుంది:** ఎప్పుడైతే మీ చర్మానికి మాయిశ్చరైజ్ మరియు తేమగా ఉంచుకోవగలుగుతారో అప్పుడు, కణజాలాల మరమత్తు చాలా సులభం అవుతుంది . డ్యామేజ్ అయిన కణజాలల వల్ల చర్మానికి హాని కలుగుతుంది . స్మూత్ మరియు సాఫ్ట్ స్కిన్ కూడా టిష్యు డ్యామేజ్ ను రిపేర్ చేస్తుంది . అందుకు మీరు రెగ్యులర్ గా చర్మంను మాయిశ్చరైజింగ్‌గా ఉంచుకోవాలి.

**ముడుతలను నివారిస్తుంది:** ఎప్పుడైతే మీ చర్మాన్ని తేమగా ఉంచుకోగలుగుతారో, అప్పుడు మీ ముఖంలో మరియు శరీరంలో తక్కువ ముడుతలను కలిగి ఉంటారు. చర్మంలో ముడుతలకు ముఖ్య కారణం డీహైడ్రేషన్. ఈ డీహైడ్రేషన్ తగ్గించుకోగలిగినట్లైతే మీ శరీరంలో ఎటువంటి ముడుతలుఏర్పడవు. మీ చర్మం సున్నితంగా మరియు సాఫ్ట్‌గా ఉంటుంది.

**ఇన్ఫెక్షన్‌ను నయం చేస్తుంది:** ఎప్పుడైతే చర్మం డీహైడ్రేషన్‌కు గురౌవుతుందో, అంటే చర్మానికి సరిపడా తేమ అందడం లేదని గ్రహించాలి. దాని వల్ల అనేక ఇన్ఫెక్షన్స్‌ను ఎదుర్కోవల్సి వస్తుంది . మాయిశ్చరైజింగ్ మీ చర్మానికి చాలా మేలు చేస్తుంది మరియు అన్ని రకాల ఇన్ఫెక్షన్స్‌ను నివారిస్తుంది. డీహైడ్రేషన్ స్కిన్ వల్ల మొటిమలు మరియు ఇతర స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ను కారణం అవుతుంది. అటువంటి చర్మ సమస్యలున్నప్పుడు, మీరు శరీరానికి తగినంత నీరు అవసరం అవుతుం దని గ్రహించాలి. ఎప్పుడైతే మీ చర్మం తేమగా ఉంటుందో, అప్పుడు చర్మంలో ఎటువంటి ఇన్ఫెక్షన్స్ కానీ, మొటిమల సమస్యలు కానీ ఉండవు.

**డ్యామేజ్ స్కిన్ నివారిస్తుంది:** చర్మం ఎప్పుడూ తేమగా ఉంచుకొన్నట్లైతే , చర్మం చాలా సులభంగా తేలికపడుతుంది. డ్రై స్కిన్ వల్ల చర్మం మీద క్రాక్స్ మరియు ఇతర సమస్యలకు దారితీస్తుంది. డ్రై స్కిన్ ఉన్నప్పుడు చర్మం దురద మరియు చర్మం డ్యామేజ్ కు కారణం అవుతుంది.




# సమతుల సూత్రాలు



మహిళలు సమతుల ఆహారాన్ని వేళ ప్రకారం తీసుకుంటూ, శారీరక వ్యాయామానికి సరైన ప్రాధాన్యమిస్తూ ఉంటే అధికబరువు సమస్యే దరిచేరదు. అయితే, చాలామందికి ఆహారం తీసుకోవడంలో సరైన ప్రణాళిక ఉండదు. దాంతో అధిక బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నది పోషకాహార నిపుణుల అభిప్రాయం. ఆహార ప్రణాళికకు నిపుణులు అందిస్తున్న 5 సూత్రాలు..

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమైన ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది.

మనిషి తన అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారపదార్థాలు సరియైనపాళ్ళలో వుండాలి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన శక్తినీ, అమినో ఆమ్లాలనీ, విటమిన్లనీ, లవణాలనీ, కొవ్వునీ, పిండి పదార్థాలనీ ఇవ్వగలిగి వుండాలి. ఇటు వంటి ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటాం. ఆహారపదార్థాలు సరియైన పాళ్ళలో లేక పోతే... అంటే- కొన్ని పదార్థాలు ఎక్కువైనా, తక్కువైనా అందులోని సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. అయితే మనం రోజూ తినే ఆహారాన్నే కొద్దిగా మార్పులు, చేర్పులతో సమతుల్యంగా మలచుకోవచ్చు. సమ తుల్య ఆహారం కన్నా ఆరోగ్యకరమైనదీ, పుష్టికరమైనదీ సాధారణ శ్రమ చేస్తూ జీవనం సాగించే వారికి ఈ విధమైన ఆహారం సమతుల్యంగా ఉండవచ్చు.ఇందుకోసం నిపుణులు అందిస్తున్న పంచ సూత్రాలను చూద్దామా...

**1.ఆహార ప్రణాళిక:**

డైట్ ప్లాన్ సరిగ్గా ఉండాలి కదా అని ఒకే తరహా ఆహారంతో సరిపెట్టేయకూడదు. దీని వల్ల ఆ ప్రణాళిక సవ్యంగా నడవదు. కొన్ని రకాల పదార్థాలు మరికొన్నింటితో కలిపితే రుచిగానే కాదు, ఆరోగ్యానికీ మేలు కలుగుతుంది. అయితే, ఏ పదార్థాలు కలిపితే శరీరానికి మంచిది అనేవి తెలిసుండటం ముఖ్యం. ఉదాహరణకి- చేపలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. అయితే, చేపలను కూరల రూపకంగానే కాకుండా ఆవిరి మీద ఉడికించి, గ్రిల్ చేసి, ఇతర కూరగాయల సలాడ్స్‌తో తీసుకోవచ్చు.

**2.ఎంపిక ప్రధానం:**

లక్ష్యం వైపుగానే ఆహారపు అలవాట్లు ఉండాలి. మనకు నచ్చనిదె%నా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని కూడా మెల్ల మెల్లగా మొదలుపెట్టి శరీరానికి అలవాటు చేయవచ్చు. దీని వల్ల లక్ష్యానికి త్వరగా చేరువకావచ్చు.

**3.భాగస్వామి ఎంపిక:**

కుటుంబంలోనో, స్నేహితుల్లోనో, సహోద్యోగుల్లోనూ.. మీలాగే ఆహారనియమాలు పాటించే వ్యక్తిని ఈ నియమాల్లో భాగస్వామిగా ఎంచుకోండి. దీని వల్ల ఆహార నియమాలను పాటించడంలో ప్రోత్సాహం ఉంటుంది. వాయిదా వేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. వాయిదా వేసినా తిరిగి కొనసాగించే ధోరణి ఈ పద్ధతిలో ఎక్కువ.

**4.కితాబు ఇచ్చేసుకోకండి:**

మీకు మీరుగా నేను చాలా బాగా ఆహార నియమాలు పాటించగలనుఅనే కితాబు ముందే ఇచ్చుకోకండి. ఎప్పుడె%నా నియమాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు తిట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల మీ ప్రణాళిక కూడా పూర్తిగా మూలన పడే అవకాశమూ ఉంది. అందుకే, ప్రతి రోజూ ఈరోజును కొత్తగా, ఇంకా మరింత ఆరోగ్యకరమైన ఆహార నియమాలతో ప్రారంభిస్తాను అనుకోండి.

**5.ఒత్తిడిని అదుపులో ఉంచండి:**

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమె%న ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది. అందుకని మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకొని, నియమాల అమలు సక్రమంగా జరిగేలా చూడాలి.

**సమతుల్య ఆహారం:**

1. బియ్యం - 520 గ్రా, 2. పప్పుధాన్యాలు - 50గ్రా 3. ఆకుకూరలు - 40గ్రా, 4. కూరగాయలు - 70 గ్రా, 5. దుంపలు - 60 గ్రా, 6.పాలు - 200 గ్రా, 7. నూనెలు - 45 మి.లీ, 8. చక్కెర, బెల్లం - 35 గ్రా. అయితే -న్యూట్రీషన్ మన ఆరోగ్యానికి సరిపోయే సమగ్ర ఆహారం సూచిస్తారు.

పప్పు ధాన్యాలకు బదులుగా రెండుకోడి గ్రుడ్లు లేదా 50 గ్రాముల మాంసం, చేప సమానపోషక విలువలు కలిగి వుంటాయి. కొద్దిగా మార్పు లతో ఈ రకమైన పాళ్ళఆహారం తీసుకుంటే అది సమతుల్య ఆహారానికి దగ్గరగా వుంటుంది. సమతుల్య ఆహారంలోకి వివిధ అంశాల పోషక విలువలు తెలుసుకోవలసిన అవసరం చాలా వుంది.

**ఆకుకూరలు - కూరగాయలు:**

సమతుల్యఆహారంలో ఇవి అత్యంత విలువైన భాగాలు. పచ్చ టి తాజా ఆకుకూరల్లో, కూరగాయల్లో బి, సి, కె. విటమిన్లు, ఇను ము, కాల్షియం తదితరాలు పుష్కలంగా వుంటాయి. వీటి లో ప్రోటీన్లు, పిండి పదార్థాలూ, కొవ్వులు ఉండవు. అ యితే ఆకుకూరల్లో వుండే పీచుపదార్థం ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అవసరానికి మించి లావుగా వున్నవాళ్లు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల్ని ఎక్కువచేయడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# ఇక స్కాటెగ్జిట్...?

బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందోళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.

ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వెళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్సలర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్‌ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.

2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.

స్పానియార్డులు ఈ నెల 26న జరిగిన ఎన్నికల్లో కూడా గత డిసెంబర్‌లోలాగే ఏ పార్టీకి మెజారిటీ రాని పరిస్థితిని పునరావృతం చేశారు. ఏకైక ప్రధాన పార్టీగా తిరిగి అవతరించిన పాప్యులర్ పార్టీ నేత ప్రధాని మరియానో రజాయ్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ పరిస్థితుల్లో కెటలోనియన్ స్వాతంత్ర్యం డిమాండు తిరిగి తెరపైకి వస్తోంది. బ్రెగ్జిట్, కెటలోనియన్లలోనే కాదు, దూరంగా ఉన్న కెనడాలోని క్యుబెక్ జాతి స్వాతంత్ర్య కాంక్షలకు సైతం కొత్త ఊపిరు లూదుతోంది.

అంక్షలు లేని స్వేచ్ఛాయుత యూరప్ నిర్మాణమనే ఈయూ మౌలిక లక్ష్యానికి బ్రెగ్జిట్ పర్యవసానంగా విషమిస్తున్న జాతి వైరుధ్యాలు సవాలుగా నిలుస్తున్నాయి. జాతీయవాదం, జాత్యహకారవాదం, గుడ్డి ముస్లిం వ్యతిరేకత, వల సదార్లపట్ల వ్యతిరేకత వంటి ధోరణులు బలపడుతుండటం దేశాలకు, జాతులకు అతీతంగా యూరప్‌ను ఆర్థికంగా, రాజకీయంగా ఐక్యం చేయాలనే దాని ఆకాంక్షకు అపవా దంగా నిలుస్తున్నాయి. బ్రెగ్జిట్ ఫలితాల తదుపరి ఫ్రాన్స్, నెదర్లాండ్స్, డెన్మార్క్, స్వీడన్, జర్మనీ తదితర దేశాల్లోని పచ్చి మితవాద పార్టీలు ఈయూ నుంచి నిష్క్రమణకు ప్రజాభిప్రాయ సేకరణలు జరపాలని కోరడం ప్రారంభిం చాయి. ఫ్రెగ్జిట్ (ఫ్రాన్స్), నెగ్జిట్ (నెదర్లాండ్స్) వంటి పిలుపులు వెల్లువెత్తుతు న్నాయి. ఇవన్నీ నేడు బలహీన ధోరణులే అయినా ఈయూ ఆర్థిక విధానాలను, అది ప్రజలపై అమలు చేసిన, చేస్తున్న కఠోరమైన పొదుపు చర్యలు, సంక్షేమ వ్యయాల కోతల పర్యవసానాలుగా ఉత్పన్నమవుతున్నాయి.

ఫలితంగా తలెత్తుతున్న సామాజిక అసంతృప్తికి యూరప్‌కు వలస వచ్చేవారు బలిపశువులు అవుతుండటం విషాదకరం. 2011-12లలోని ఈయూ సంక్షోభం పరిష్కారం కాకపోవడమే స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి జాత్యహంకార, విచ్ఛిన్నకర, విధ్వంసకర ధోరణుల వరకు అన్ని అవాంఛనీయ ధోరణులకు ఊపిరులు పోస్తోంది. చారిత్రక శత్రువులు ఎలా సన్నిహిత భాగస్వాములు కాగలరో ఈయూ నిరూపించి చూపించింది అని నోబెల్ కమిటీ 2012లో ఈయూకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తూ పేర్కొంది. నేటి పరిణామాలు ఆ మాటలను అపహాస్యం చేస్తున్నట్టుండమే వైచిత్రి. ఐరాపా సంయుక్త రాష్ట్రాలను ఏర్పరచాలనే ఈయూ వ్యవస్థాపకుడు జీన్ మన్నెన్ కల నిజమౌతున్నదా? కరిగిపోనున్నదా?

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!

మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..



**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

# విశ్వవిద్యాలయానికి నిధులివ్వండి

బెంగళూరు : రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ విశ్వవిద్యాలయ స్థాపనకు రూ.100 కోట్లు మంజూరు చేయాలని ఆ శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన దిల్లీలో వివిధ రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల మంత్రుల సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్రపభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రంగనాథ్ నేతృత్వంలోని సమితి నివేదిక ఆధారంగా విశ్వవిద్యాలయ స్థాపనకు గదగ్ జిల్లాలో 353 ఎకరాల భూమిని గుర్తించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిందన్నారు. ఈ రంగంలో మరిన్ని అధ్యయనాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరాన్ని నొక్కిచెప్పారు.

# చిత్రభాను

### రోమాలు నిక్కపొడుచుకునేలా

## చిరు 151 "సై...రా" పోస్టర్



1978లో పునాదిరాళ్లు సినిమాతో మొదలైన సినిమా ప్రస్థానం ఖైది నంబర్ 150 దాకా కొనసాగుతూనే ఉంది.చిరంజీవి నటించిన ప్రాణం ఖరీదు తన మొదటి రిలీజ్ అయిన సినిమాగా పరిగణలోకి తీసుకుంటారు. తెలుగు సినిమా స్థాయిని పెంచిన హీరో అంటే అది తప్పకుండా మెగాస్టార్ చిరంజీవి అని చెప్పొచ్చు. టాలీవుడ్ ని ఏలిన అతితక్కువమంది హీరోల్లో తొలితరం కథానాయకుల తర్వాత ఇప్పటివరకూ మళ్ళీ అంతటి క్రేజ్ ఉన్న హీరో మెగాస్టార్ ఒక్కడే . చిరు స్టామినా ఏమిటో పదేళ్ల తర్వాత కూడా ప్రూవ్ చేసింది ఖైది నంబర్ 150 మూవీ.ఇక తన 151వ సినిమాగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బయోపిక్ తో వస్తున్నాడు చిరంజీవి. ఆ సినిమా టైటిల్ గా సైరా అని పెట్టారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథ ఆధారంగా చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కనున్న తాజా చిత్రం ఇటీవలే లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. సురేందర్‌రెడ్డి దర్శకుడు. కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు.

పద్దెమినిదవ శతాబ్దానికి చెందిన స్వాతంత్ర్య సమరసేనాని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వీరోచిత పోరాటానికి దృశ్యరూపంగా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. వివిధ భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని అనువాదం రూపంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు ప్రకటించారు. సై...రా నరసింహారెడ్డి అనే టైటిల్ ప్రధాన టైటిల్ కాగా..నరసింహారెడ్డి ఉపశీర్షికగా ఉంది. దాదాపు 150కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు.

ముందుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనే టైటిల్ నే పెట్టాలని నిర్ణయించినా.. తరువాత యూనివర్సల్ అపీల్ కోసం టైటిల్ ను మార్చాలని నిర్ణయించారు. ఒకేసారి తెలుగు తమిళ హిందీ మలయాళ భాషల్లో రిలీజ్ కు ప్లాన్ చేస్తుండటంతో అందుకు తగ్గట్టుగా మహావీర అనే టైటిల్ ను ఫిక్స్ చేశారన్న ప్రచారం జరిగింది.

## ఏడాది తర్వాత..



మహిళా ప్రధాన చిత్రాలు, ప్రయోగాత్మక కథాంశాలతో తమిళంలో ప్రతిభను చాటుకుంటున్నది నయనతార. కోలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఆమె టాలీవుడ్‌లో అడపాదడపా నటిస్తున్నది. దాదాపు ఏడాది విరామం తర్వాత తెలుగులో ఆమె ఓ సినిమా చేస్తున్నది. సింహా, శ్రీరామరాజ్యం తర్వాత బాలకృష?, నయనతార కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి కె.యస్. రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.కల్యాణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది.

ప్రస్తుతం హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ జరుగుతున్నది. సోమవారం నుంచి నయనతార చిత్రీకరణలో పాల్గొంటున్నది. నిర్మాత మాట్లాడుతూ శక్తివంతమైన కథ, కథనాలతో తెరకెక్కుతున్న చిత్రమిది. బాలకృష?, నయనతార కెమిస్ట్రీ అలరిస్తుంది. నయనతార పాత్ర సరికొత్త పంథాలో ఉంటుంది అని తెలిపారు. బ్రహ్మానందం, ప్రకాష్‌రాజ్, అశుతోష్‌రాణా, మురళీమోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: ఎం.రత్నం, కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్‌భట్.

## వాడికెందుకు? వాడి అయ్య జాగీరా?....



విజయ్‌దేవర కొండ, షాలిని హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'అర్జున్ రెడ్డి'. సందీప్‌రెడ్డి వంగా దర్శకుడు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాత. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ సంచలనకామెంట్స్ చేశారు.

'అర్జున్ రెడ్డి' సినిమా 3 గంటలు తీయడాన్ని కొందరు సోషల్ మీడియాలో విమర్శలు చేయడంపై తమ్మారెడ్డి స్పందిస్తూ..... వాడికెందుకయ్యా? వాడి అయ్య జాగీరా? మూడు గంటలు సినిమా తీస్తడు, 30 గంటలు సినిమా తీస్తడు. నిర్మాత, దర్శకుడు, హీరో సినిమాను నమ్ముకుని సినిమా తీస్తారు అని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో 3 గంటలట సినిమా అంటూ కామెంట్ చేస్తున్నారు కొందరు... ఏమైతదీ? వాడి పైసలా? నచ్చకపోతే వాడు చూడొద్దు? అంటూ ఘాటుగా స్పందించారు తమ్మారెడ్డి. ఇంకోడెవడో వస్తడు... ముద్దు పెట్టుకున్నారంట ఏందయ్యా అని? విమర్శిస్తడు. ముద్దు పెట్టుకుంటే నీదేంబోయిందయ్యా? రాకు నువ్వు థియేటర్‌కు? అన్నీ వీళ్లకే కావాలి. పోనీ మంచి సినిమా తీస్తే చూస్తరా? అంటూ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు తమ్మారెడ్డి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేత వి.హనుమంతరావు అర్జున్ రెడ్డి ముద్దు పోస్టర్లను చించేసిన సంగతి తెలిసిందే. ముద్దు పెట్టడు, మూడు గంటలు సినిమా తీయడు నువ్వు రిలీజ్ చేస్తవా? హెల్ప్ చేస్తవా? ఎవ్వడేం చెయ్యడు. సోషల్ మీడియాలో, రాజకీయ నాయకులు, కొందరు పిచ్చోళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. సినిమా వాళ్లు ఊరికే దొరికారు కదా అని ఎవరు పడితే వారు రాయి వేయడం అలవాటయిపోయింది... అని తమ్మారెడ్డి మండి పడ్డారు.

ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా ప్రేక్షకులు మాకు సపోర్టుగా ఉన్నారు. సోషల్ మీడియాలో అలా మాట్లాడే వారిని మీరంతా బాయ్ కాట్ చేయాలని కోరుకుంటున్నాను. సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను అంటూ తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.



## సంగీతం మహా సముద్రం

**ప్రతి కథానాయకుడికి ఒక ట్కస్టైల్ వుంటుంది. వారి ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని కథానుగుణంగా సంగీతాన్నందించేందుకు ప్రాధాన్యతనిస్తాను అంటున్నారు అనూప్‌రూబెన్స్. మనసును స్పృశించే విలక్షణ బాణీలతో తెలుగు సినీ సంగీతంలో తనకంటూ ప్రత్యేకతను సృష్టించుకున్నారాయన. శ్రావ్యమైన బాణీలతో సాగే ప్రణయగీతాలు, హుషారెత్తించే మాస్ బీట్‌లతో సంగీతప్రియుల్ని అలరిస్తూ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన సంగీత దర్శకత్వం వహించిన తాజా చిత్రం నేనే రాజు నేనే మంత్రి ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. ఈ సందర్భంగా అనూప్‌రూబెన్స్ ఇటీవల పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ సంగతులివి...**



తొలిసారి రాజకీయ నేపథ్యంలో...

ఇప్పటివరకు నేను రాజకీయ నేపథ్య చిత్రానికి సంగీతాన్నందించలేదు. అందుకే నా కెరీర్‌లో నేనే రాజు నేనే మంత్రి చిత్రాన్ని ప్రత్యేకంగా భావిస్తున్నాను. స్క్రిప్ట్ విన్నప్పుడే ఉద్విగ్నతకు లోనయ్యాను. రానా పాత్రలో భిన్న పార్శ్వాలు కనిపించాయి. మనసును కదిలించే సంగీతాన్నదించేందుకు మంచి అవకాశంలా అనిపించింది. ఇక దర్శకుడు తేజతో ఎన్నో ఏళ్లుగా ప్రయాణం చేస్తున్నాను. ఆయన అభిరుచులేమిటో బాగా తెలుసు. ఈ సినిమాలో పాటలతో పాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగుందని అందరూ ప్రశంసిస్తున్నారు. నేపథ్య సంగీతం సన్నివేశాల్లోని భావోద్వేగాలకు మరింత గాఢతను అద్దిందని అందరూ మెచ్చుకుంటున్నారు.

**పాటలు కథ చెబుతాయి....**

నేనే రాజు నేనే మంత్రి చిత్రంలో సాధారణ పంథాకు భిన్నంగా సంగీతాన్నందించే అవకాశం లభించింది. ఈ చిత్రంలోని పాటలు కూడా కథలోని భావాన్ని ఆవిష్కరిస్తూ సాగుతాయి. అందుకే ప్రేక్షకుల హృదయాల్ని హత్తుకునేలా స్వరరచన చేసే వీలు కలిగింది. కథలోని భావాలకు అనుగుణంగా పాటలు సాగితే వాయిద్యాల్ని అనుకున్న విధంగా ఉపయోగించుకోవచ్చు. ఈ సినిమాలో ఎక్కువగా వయొలిన్, కోరస్ బ్యాక్‌గ్రౌండ్‌ను వాడాను.

**సావిత్రి కుదరలేదు...**

ఆరేళ్ల క్రితం వెంకటేష్ కథానాయకుడిగా తేజ దర్శకత్వంలో సావిత్రి పేరుతో ఓ సినిమా చేయాలనుకున్నారు. ఆ సినిమాకు నేను కొన్ని బాణీలను సమకూర్చాను. అనుకోని కారణాల వల్ల ఆ చిత్రం కార్యరూపం దాల్చలేదు. ఆ చిత్రం కోసం తయారుచేసుకున్న ఓ బాణీని జోగేంద్ర జోగేంద్ర పాట కోసం తీసుకున్నాను.

**ప్రతిరోజు నేర్చుకోవాల్సిందే..**

సంగీతం మహా సముద్రంలాంటిది. ప్రతి రోజు కొత్త విషయాన్ని నేర్చుకుంటూ వుండాలి. ప్రతి ఆరు నెలలకొకసారి మార్కెట్‌లో కొత్త వాయిద్య పరికరాలు వస్తుంటాయి. వాటిని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయితేనే ట్రెండ్‌కు తగినట్లుగా సంగీతాన్నందించగలుగుతాం. నేను సంగీతాన్ని ఎంతగానో ప్రేమిస్తాను. ఒక్కో హీరో దగ్గర ఒక్కో ప్రత్యేకత వుంటుంది. వారి ఇమేజ్‌ను బట్టి సంగీతాన్ని అందించాలి. యువ దర్శకులతో పనిచేయడాన్ని ఎక్కువగా ఇష్టపడతాను. వారు సంగీతపరంగా సృజనాత్మకంగా ఆలోచిస్తుంటారు.

**అఖిల్ పాట పాడాడు..**

ప్రస్తుతం బాలకృష? నటిస్తున్న పైసా వసూల్ చిత్రంతో పాటు అఖిల్ హీరోగా విక్రమ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి సంగీతాన్నందిస్తున్నాను. బాలకృష? వంటి సీనియర్ హీరోతో పనిచేయడం గొప్ప అనుభూతినిచ్చింది. సినిమాలో ఆయన పాడిన పాట వైరల్‌గా మారింది. ఇక విక్రమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న సినిమాలో అఖిల్‌తో ఓ పాట పాడించాను. అతని గళం చాలా బాగుంటుంది. త్వరలో ఈ పాటను విడుదల చేయబోతున్నాం.

# భక్తులు, స్థానికుల భద్రతే లక్ష్యం: డీసీపీ



హైదరాబాద్ : ఖైరతాబాద్ మహాగణపతి చెంతకు వచ్చే భక్తులు, స్థానికుల భద్రతే లక్ష్యంగా పోలీసు శాఖ నిఘా, భద్రతా చర్యలు తీసుకుంటోందని సెంట్రల్ జోన్ డీసీపీ జోయెల్ డెవిస్ పేర్కొన్నారు. స్థానిక వలంటీర్లు సైతం పోలీసులకు తోడ్పాటు అందించాలని సూచించారు. ఖైరతాబాద్‌లో భద్రతపై స్థానిక రాజకీయ పార్టీల ఐకాస పోలీసుల చెంత ఆందోళన వెలిబుచ్చిన నేపథ్యంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, రాజకీయ పార్టీల నాయకులతో ఖైరతాబాద్‌లోని మున్సిపల్ మైదానంలో పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఉత్సవాలకోసం 300 మంది పోలీసులే, క్రైమ్ టీమ్, షీటీమ్స్, స్థానిక పోలీసులు ఉంటారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, ఉత్సవ నిర్వాహకులు కూడా మరికొన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం దాకా అవసరమైన పోలీసు సిబ్బంది, స్థానిక వలంటీర్లను గుర్తించినట్లు వివరించారు. మండపం పరిసరాల్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి దాదాపు పదివేల మంది వివరాలు సేకరించినట్లు వెల్లడించారు. ఉత్సవాలు ముగిసేదాకా ఇళ్లలో ఎవ్వరు అద్దెకోసం వచ్చినా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సమయంలో అనేక మంది భక్తులు చిన్న గణపతులను తెచ్చి విగ్రహం వద్ద పెడుతుంటారని, అసాంఘిక శక్తులతో ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఎవ్వరైనా విగ్రహం తెచ్చినా పోలీసులకు తెలుపకుండా ఒక్క విగ్రహం కూడా అక్కడ ఉంచొద్దని సూచించారు. పోలీసులు బాంబ్‌స్క్వాడ్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీచేసిన తర్వాతనే అనుమతించాలన్నారు. మండపం వద్ద ఎలాంటి విద్యుత్తు, ఇతర ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారంలేకుండా కమిటీ చూసుకోవాలన్నారు. గతంలో ఓ వ్యక్తి చనిపోయిన ఘటన పునరావృతం కాకూడదన్నారు. వినాయకుడి వద్ద అంబులెన్స్, అగ్నిమాపక యంత్రం, తాగునీరు, విద్యుత్తు దీపాలు అందుబాటులో ఉండేలా జీహెచ్ఎంసీ, జలమండలి, ఫైర్ తదితర శాఖలతో సమన్వయ సమావేశంలో చర్చించినట్లు వివరించారు. ఖైరతాబాద్ వినాయకుడి నుంచి నిమజ్జనం జరిగే క్రేన్ నంబరు 4 వరకు క్షుణ్ణంగా పరిశీలించామని, ఆ మార్గంలో చేయాల్సిన పనులను గుర్తించి ఆయా శాఖలకు సూచించినట్లు చెప్పారు. త్వరలో మండపం వద్ద పనిచేసే వెండర్లు, వెల్డింగ్ సిబ్బంది, మండపం పనివారితోనూ సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్‌లో ఉత్సవాల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ రాజకీయ పార్టీల ఐకాస నేతలు డీసీపీకి ఓ వినతిపత్రం సమర్పించారు. రోడ్లమీదనే కాకుండా వినాయకుడి వద్ద కూడా ప్రచార బోర్డులు లేకుండా, దాతల పేర్లు మైకులో చెప్పకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాలు వినాయకుడి నుంచి కిలోమీటరు దాకా ఏర్పాటుచేస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ శశిధర్‌రాజు, ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్, గణేష్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ సుదర్శన్, ఆయా పార్టీల నాయకులు మహేందర్‌బాబు, అనీల్‌కుమార్, ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కిట్ స్పాన్సర్‌పై
# కోహ్లీ సేన అసంతృప్తి



దిల్లీ: ఆటకు సంబంధించిన కిట్లను పంపిణీ చేసే స్పాన్సర్‌పై కోహ్లీ సేన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే జట్టులోని ఆటగాళ్లు సమస్యను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వారు బీసీసీఐకి సమాచారం అందించారు. దీనిపై బీసీసీఐ కూడా ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత పదేళ్లుగా నైక్ సంస్థ టీమిండియాకి కిట్లను పంపిణీ చేస్తోన్న విషయం తెలిసిందే. అతి త్వరలో నైక్ సంస్థ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించే దిశగా చర్చలు నిర్వహిస్తామని బీసీసీఐ సీఈవో రాహుల్ జోహ్రీ తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆటగాళ్లు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. కొన్ని కిట్లు అదనంగా ఆటగాళ్లకు అందుబాటులో ఉంచాలని కోరినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదని, వచ్చే వారంలో దీనిపై సీఓఏ మీటింగ్‌లో చర్చిస్తామని ఆయన చెప్పారు. 2006లో నైక్ బీసీసీఐకి సుమారు 43మిలియన్ డాలర్లు చెల్లించి ఒప్పందం చేసుకుంది.

ఆ తర్వాత 2011లో 60మిలియన్ డాలర్లు చెల్లించి మరో ఐదేళ్లకు ఒప్పందాన్ని పెంచుకుంది. 2015లో 57మిలియన్ డాలర్లు చెల్లించి 2020వరకు ఒప్పందాన్ని పునరుద్ధరించుకుంది.

## రెండేళ్ల తరువాత వన్డే జట్టులోకి..



ఆంటిగ్వా:నవమారం రెండేళ్ల సుదీర్ఘ విరామం తరువాత డాషింగ్ ఓపెనర్ క్రిస్ గేల్ కు వెస్టిండీస్ వన్డే జట్టులో చోటు దక్కింది. ఇటీవల భారత్ తో జరిగిన ట్వంటీ 20 మ్యాచ్ లో ఆడిన గేల్.. విండీస్ తరపున వన్డే ఆడి 29 నెలలు అయ్యింది. 2015 మార్చిలో గేల్ చివరిసారి వన్డే జట్టులో కనిపించాడు. ఆ తరువాత ఇంతకాలానికి గేల్ కు వన్డే జట్టులో స్థానం కల్పించారు. ఇంగ్లండ్ తో వన్డే సిరీస్ లో భాగంగా గేల్ కు చోటు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 15 మంది సభ్యులతో కూడిన జట్టును విండీస్ ప్రకటించింది. గేల్ తో పాటు మార్లోన్ శామ్యూల్స్ కు విండీస్ వన్డే జట్టులో చోటు దక్కింది. 2016 అక్టోబర్ లో శామ్యూల్స్ చివరగా వన్డే ఆడాడు. ఈ ఇద్దరి ఎంపిక జట్టుకు అదనపు బలాన్ని తీసుకొస్తుందని క్రికెట్ వెస్టిండీస్ సెలక్షన్ ప్యానల్ ఛైర్మన్ కర్టనీ బ్రౌన్ అభిప్రాయపడ్డారు. దాంతోపాటు వీరి అనుభవం యువ క్రికెటర్లకు లాభిస్తుందని బ్రౌన్ పేర్కొన్నారు. అయితే ఆల్ రౌండర్ డ్వేన్ బ్రేవో కు చోటు కల్పించకపోవడానికి అతను పూర్తి ఫిట్ నెస్ తో లేకపోవడమేనని తెలిపారు. వచ్చే ఏడాది బ్రేవో పునరాగమనం చేసే అవకాశం ఉందన్నారు.

## 'ధోని వల్ల అతనికి నష్టం'



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కెరీర్ కు సంబంధించి ఏదొక రూపంలో విమర్శలు వెలుగుచూస్తునే ఉన్నాయి. ఇటీవల శ్రీలంకతో పరిమిత ఓవర్ల సిరీస్ కు ధోనిని ఎంపిక చేయడాన్ని మాజీ ఆటగాడు గౌతం గంభీర్ తీవ్రంగా తప్పుబట్టాడు. 2019 వరల్డ్ కప్ ను దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేశామని టీమిండియా సెలక్టర్లు చెబుతున్న నేపథ్యంలో గంభీర్ స్వరం పెంచాడు. ధోని వరల్డ్ కప్ లో కొనసాగాలంటే అతను అప్పటి వరకూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాల్సి ఉందంటూ గంభీర్ చురకలంటించాడు.

'మెరుగ్గా ఆడితే ధోని వరల్డ్ కప్ వరకూ కొనసాగుతాడు అని చీఫ్ సెలక్టర్ ఎంఎస్ కే ప్రసాద్ చెప్పారు. అది అతనికి మాత్రమే పరిమితమా. మిగతా వారికి ఆ అవకాశం ఎందుకు లేదు. ధోనికి ఒక నిబంధన.. వేరే ఆటగాళ్లకి మరొక నిబంధనా. ఎవర్నీ ఎంపిక చేసినా అది వారి ప్రస్తుత ఫామ్‌పైనే ఆధారపడుతుంది కదా. గతంలో సాధించిన ఘనతలు పెద్దగా పరిగణలోకి తీసుకునే పరిస్థితి ఉండదు కదా. మరి ఫామ్ లోని ధోని ఎంపిక ఎందుకు జరిగిందో అర్థం కావడం లేదు. అంటే వచ్చే వరల్డ్ కప్ వరకూ ధోనిని ఏదొక రకంగా కొనసాగించాలనే ఉద్దేశం సెలక్టర్లలో ఉంది. ఇలా చేస్తే చాలామంది ఆటగాళ్లు నష్టపోతారు. ఇక్కడ మరొక వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్‌ను తీసుకోండి. అతను అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు.

## సూర్య గ్రహణాన్ని వీక్షించిన ట్రంప్ ఫ్యామిలీ



వాషింగ్టన్: కండ్లకు ఎటువంటి ప్రొటెక్షన్ లేకుండా నేరుగా సూర్య గ్రహణాన్ని చూడరాదు. గ్రహణ సమయంలో శాస్త్రవేత్తలు ఇచ్చే అడ్వైస్ ఇదే. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాత్రం ఆ సలహా పాటించలేదు. అమెరికాను ఆదివారం గ్రేట్ ఎక్లిప్స్ పట్టేసింది. ఆ సంపూర? సూర్య గ్రహణాన్ని వైట్‌హౌజ్ నుంచి వీక్షించారు ట్రంప్. ఆయన భార్య మెలానీయా ట్రంప్ కూడా ఆ ఖగోళ అదుతాన్ని కనులారా చూశారు. ట్రూమన్ బాల్కనీ నుంచి ట్రంప్ దంపతులిద్దరూ గ్రహణాన్ని వీక్షించారు. సరిగ్గా సంపూర? సూర్య గ్రహణం పట్టే సమయంలో బాల్కానీలోకి వచ్చిన ట్రంప్ కొద్ది సేపు ఆ గ్రహణాన్ని కంటికి ఎటువంటి ప్రొటెక్షన్ లేకుండానే చూసేశారు. ఎలా ఉంది గ్రహణం అని రిపోర్టర్లు అడిగితే.. సూపర్ అని కూడా ఆయన సమాధానం ఇచ్చారట.

అయితే మరీ కీలక సమయంలో మాత్రం ట్రంప్ తన కంటికి అద్దాలు పెట్టుకుని గ్రహణాన్ని వీక్షించారు.

ఫస్ట్ లేడీ మెలానియా, కుమారుడు బారన్ ట్రంప్ కూడా ఆ సెలస్టియల్ అందాలను తనవితీరా తిలకించారు. ఫస్ట్ డాటర్ ఇవాంకా ట్రంప్ కూడా గ్రహణాన్ని వీక్షించారు. వాషింగ్టన్ డీసీలో ఉన్న ఎయిర్ అండ్ స్పేస్ మ్యూజియం నుంచి ఆమె గ్రేట్ ఎక్లిప్స్‌ను చూశారు

### జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓపై
# కేసు నమోదు చేయండి

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: అనుమతి లేకుండా ఇంటిలోకి ప్రవేశించి బెదిరింపులకు పాల్పడిన జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓపై కేసు నమోదు చేయాలని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 17న జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓ, సీఐలు ఇంటిలోకి అక్రమంగా చొరబడి బెదిరించడాన్ని సవాలు చేస్తూ సికింద్రాబాద్ యార్పాల్‌కు చెందిన ఎం.అరుణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ చల్లా కోదండరాం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది రామచంద్రగౌడ్ వాదనలు వినిపిస్తూ ఎస్‌హెచ్ఓ, కానిస్టేబుళ్లు.. శంతన్‌కుమార్ అనే వ్యక్తిని బేడీలతో పిటిషనర్ ఇంటిలోకి తీసుకువచ్చి కొట్టి భయపెట్టారన్నారు. పిటిషనర్ భర్త గురించి ఆరా తీశారని, లేరని చెప్పగా ఉదయంలోగా ఇల్లు ఖాళీ చేయాలని.. లేదంటే కేసులు పెడతామని బెదిరించారన్నారు. ఇంటిలో ఉన్న సీసీటీవీలను తొలగించడంతోపాటు రికార్డర్లను ధ్వంసం చేశారన్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా కోర్టుకు హాజరైన ఎస్‌హెచ్ఓను.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిలోకి వెళ్లడంపై న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇంటికి సంబంధించిన పత్రాల పరిశీలనకు వెళ్లానని సమాధానమివ్వగా అసంతృప్తి వ్యక్తం చేశారు. వాదనలను విన్న న్యాయమూర్తి పై విధంగా ఆదేశించారు.

## హోంగార్డులను క్రమబద్ధీకరించాలి



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని 22వేల హోంగార్డులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ హోంగార్డుల ప్రతినిధి, హైకోర్టు న్యాయవాది జి.శారదాగౌడ్ డిమాండ్ చేశారు. అందుకోసం అసెంబ్లీని సమావేశపరిచి ఆర్డినెన్స్ తేవాలని సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో కోరారు. హోంగార్డులను క్రమబద్ధీకరిస్తామనే ప్రకటన వారికి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, అయితే ఇటీవల విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ సందర్భంగా హోంగార్డుల విషయంలో అవరోధాలు ఉన్నాయనే మాటలు ఎంతో నిరాశను కల్పించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న రెండు పడకల ఇళ్లు, కేజీ నుంచి పీజీ దాకా ఉచిత విద్య, తెలుపు రేషన్‌కార్డు, ఆరోగ్య కార్డు ఇవ్వాలని, మహిళా హోంగార్డులకు ఇతర ప్రభుత్వ శాఖల్లో మాదిరిగా మెటర్నిటీ, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన సదుపాయం ఉండాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే సీఎం స్పందించి హోంగార్డుల జీవితాలకు భరోసా కల్పించాలని కోరారు.

## బ్యాంకులను ప్రైవేటీకరించే యోచన విడనాడాలి

హైదరాబాద్: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 22న(మంగళవారం) దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్లు వెల్లడించాయి. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా పది లక్షల మంది, తెలుగు రాష్ట్రాలలో 80 వేల మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని తెలిపారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ల కన్వీనర్ వీవీఎస్ఆర్ శర్మ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో తీసుకువస్తున్న సంస్కరణలు ప్రభుత్వరంగ బ్యాంకుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయన్నారు.




## భార్యతో కలిసి శబరిమల వెళ్లిన ఏసుదాసు



కేరళ: ప్రముఖ గాయకుడు ఏసుదాసు పవిత్ర పుణ్యక్షేత్రం శబరిమల వెళ్లారు. ఇంతకుముందు చాలాసార్లు ఆయన అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. కానీ ఈ సారి తనసతీమణి ప్రభను కూడా వెంటతీసుకెళ్లారు. ఇద్దరూ కలిసి స్వామివారికి నెయ్యాభిషేకం నిర్వహించారు.

అంతేకాదు ఆలయం మూసివేసే సమయంలోఆయన హ్రివాస్నం అనే పాట కూడా పాడారట. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వామివారిని ద్రించుకోవడం ఎంత ప్రశాంతంగా ఉందో మాటల్లో చెప్పలేనని అన్నారు. భక్తులను సమానంగా చూసే ఏకైక పుణ్యక్షేత్రం శబరిమల. మతం, కులానికి ఇక్కడ స్థానం లేదు. ఇక్కడికి వచ్చేవారందరినీ స్వామి, అయ్యప్ప, మణికంఠ, మలికపురం అనిసంబోధిస్తారు అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు ఏసుదాసు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com